visit us @ http://epaper.suryaa.com

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సంపుటి 18 | సంచిక 73

శుక్రవారం | 3 జనవరి 2025 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అమృతగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ చవితి రా.12.53 వరకు, ధనిష్ఠ రా.12.00, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.31 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.10 వరకు

ప్రధాని మోడీపై
రైతుల ఆగ్రహం

పంజాబీ గాయకుడు దిల్జిత్ దొసాంజ్ భేటీ

- సింగర్ నిబద్ధతను నిలదీసిన రైతన్నలు
- మా ఆందోళనలకు మద్దతుగా నిలవవా?
- సంఘీభావంగా తమ నిరసనలకు వచ్చేవారంటూ మండిపాటు
- మా డిమాండ్లు నెరవేరేవరకు ఈ పోరాటం సాగుతుంది

6 లో

నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్. ప్రధానమంత్రి నరేంద్రమోడీని మర్యాదపూర్వకంగా కలిసిన సంగతి తెలిసిందే. పంజాబ్ సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న రైతన్నలు ఈ భేటీపై అనుమానాలు వ్యక్తంచేశారు. సింగర్ నిబద్ధతను ప్రశ్నించారు. గతంలో రైతు ఉద్యమానికి మద్దతుగా దొసాంజ్ తన గళాన్ని వినిపించారు. దీనిని ఉద్దేశించి పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద ప్రస్తుతం నిరసన తెలుపుతోన్న రైతు నేత ఒకరు మాట్లాడుతూ..దిల్జిత్ నిజంగా రైతుల గురించి ఆలోచిస్తుంటే.. దల్లేవాల్‌జీకి సంఘీభావంగా ఇక్కడకు వచ్చి ఉండేవారు. మా ఆందోళనలు వినేవారు. గతంలో ఆయన చేసిన ప్రకటనకే కట్టుబడి ఉండేవారు.

బంగ్లాదేశ్ చొరబాటుదారులుకు కేంద్ర సాయం

- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు
- మహిళలను చిత్ర హింసలకు గురి చేస్తోన్న బీఎస్ఎఫ్ జవాన్లు
- త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా లేఖ రాస్తానన్న దీదీ

6 లో

ట్రంప్ హోటల్ ముందు
పేలుడు

6 లో

- ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయాలు
- ఇది కచ్చితంగా ఉగ్రవాద చర్యే నంటున్న అధికారులు

అమెరికాలోని లాస్ వెగాస్‌లో ఓ ప్రమాదం జరిగింది. ఆ దేశానికి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ వెలుపల టెస్లా కారులో పేలుడు సంభవించింది.

త్వరలో అంతరిక్షం నుంచి
మొబైల్ కాల్స్

- అమెరికా ఉపగ్రహాన్ని ప్రయోగం షురూ
- చరిత్ర సృష్టించనున్న ఇస్రో
- టెక్సాస్ ఆధారిత కంపెనీ ఏఎస్టీ స్పేస్ మొబైల్ ప్రధాన పాత్ర
- పర్వతాలు, అడవులు, సముద్రం మధ్యలో ఎక్కడైనా మొబైల్ నెట్‌వర్క్

భారతదేశం అంతరిక్ష సాంకేతికత ప్రపంచం మొత్తం గుర్తిస్తోంది ఈ రంగంలో ఇప్పుడు భారతదేశం మరింత ముందుకు వెళుతోంది. 2025 ఇస్రోకి చాలా ప్రత్యేకమైనది. రాబోయే ఆరు నెలల్లో ఇస్రో ఒకదాని తర్వాత ఒకటి పెద్ద మిషన్లను ప్రారంభించబోతోంది.

6 లో

విశాఖ-విజయవాడ
మెట్రో శరవేగం

2 లో

విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.

- 2017 మెట్రో పాలసీ ఆధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చ
- రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం
- అధికారులతో చంద్రబాబు సమీక్ష

సాగుచేసే ప్రతి
రైతుకు భరోసా

- కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
- రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

3 లో

రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది.

అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు
కేబినెట్ ఆమోదం

- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్‌కు 19 పోస్టులు
- మున్సిపల్ చట్టసవరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

7 లో

త్వరలోనే రాష్ట్రంలో
స్థానిక సంస్థల ఎన్నికలు

3 లో

- ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

మహాయుతి కూటమిలో
విభేదాలు?

- బాబాయ్ - అబ్బాయ్ కలిసిపోతున్నారా?
- రెండుగా చీలిన ఎన్సీపీ మళ్లీ ఒక్కటవుతుందా?
- అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

పర్యాటకాభివృద్ధిలో చేనేతకు
చేయూత


2 లో

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత
- రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామన్న మంత్రి దుర్గేష్

ఆమరణ దీక్షతో కొత్త పంథాలో
బీసీ ఉద్యమం

- బీసీ ఆజాది ఉద్యమం
- ఇప్పటికే రాష్ట్రంలో 12 రోజులపాటు దీక్ష నిర్వహించిన సిద్ధేశ్వర్ పటేల్
- సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ సైతం హాజరు
- గాంధేయ మార్గంలో బత్తుల సిద్ధేశ్వర పటేల్
- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ సత్యాగ్రహ ఆమరణ దీక్షకు వ్యూహం
- బీసీ ఉద్యమ సోదరులారా కదలిరండి
- ఆమరణ దీక్షకు సిద్ధమైన బత్తుల సిద్ధేశ్వర పటేల్ పిలుపు

భారత స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమానికి సిద్ధమయ్యారు బీసీ ఉద్యమ పోరాట యోధుడు బత్తుల సిద్ధేశ్వర్ పటేల్. ఆమరణ దీక్షతో దేశవ్యాప్త స్ఫూఎప్టిని సాధించాలని సదుద్దేశంతో త్వరలోనే దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సత్యా గ్రహ ఆమరణ దీక్ష చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారు.

5 లో

పురందేశ్వరికి
కేంద్ర మంత్రి?

- ఏపీ, తెలంగాణాకు కొత్త అధ్యక్షులు
- సుజనా చౌదరికి పార్టీ అధ్యక్ష పదవి
- పార్టీలో ఊహాగానాలు

వివరాలు-2లో

అంతా ఇంతే!



ఆరోజు ముహూర్తం బాగుందో లేదో చూడాలా సార్

తొలి ఖోఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి రాంప్రసాద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత్ వేదికగా జనవరి 1319వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాలశాఖ మంత్రి వారి కార్యాలయంలో అద్దంకి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఖో ఖో అసోసి చైర్మన్ బీ.సీహెచ్ గరటయ్య అధ్వర్యంలో ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ను మంత్రి రాంపప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ప్రపంచ కప్ నిర్వహి స్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరి స్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 వురు షుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి.

మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించ నుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై ధ్యాఎష్టి సారిస్తోందని అందుకే, వురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ - విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై

సీఎం చంద్రబాబు సమీక్ష

● 2017 మెట్రో పాలసీ ఆధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చ ● రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

రెండు చోట్లా డబుల్ డెక్కర్: విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైఓవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు.

అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరతిగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్థన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేనేతకు చేయూతనిస్తామన్న

మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటకాభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అందులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత కోరారు. గురువారం కేబినెట్ సందర్భంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్ లోని ఛాంబర్ కు వెళ్లి మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత చేనేత, జౌళి శాఖకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ కు వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన నేపథ్యంలో తదనుగుణంగా రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తోంది.. ఈ నేపథ్యంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి ముందుకు వెళ్లేందుకు సహకరించాలని మంత్రి సవిత కోరారు. ప్రధానంగా టూరిజం సర్క్యూట్ లలో భాగంగా సమీపంలోని హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక స్థానికంగా ఉండే హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కోరారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, ఐఏఎస్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఐఏఎస్, ఎండీ తదితరులు ఉన్నారు.

7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యం

● 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ● ఏపీ ట్రాన్స్‌కో ఏపీ జెన్‌కో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ● ఇంధన శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా దాదావు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ , ఏపీ జెన్కో ఎండీ కె .వి.యన్.చక్రధర్ బాబుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం, వినియోగ దారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు, విద్యుత్ సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే కూట మి ప్రభుత్వం - 2024 తీసుకుని వచ్చి దీని ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి దాదావు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో రూ.15,729 కోట్ల విలువైన ప్రాజెక్టు లను అమలు చేస్తుందని, దీని ద్వారా 71 సబ్ స్టేషన్లు, 16,507 ఎంవీఏ ట్రాన్స్ఫార్మేషన్ సామర్థ్యం, 4696 సీకేఎం టాన్స్మిషన్ లైన్స్ ను జోడిస్తుందన్నారు. గౌరవ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకంలో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టుల (పి.ఎస్.పి.) రంగం లోకి ఏపీ జెన్కో అడుగుపెట్టిందని, ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ హృ ఎదయ పూర్వక అభినంద నలు తెలిపారు. పీక్ లోడ్ అవస రాలను ధ్యాఎష్టిలో పెట్టుకుని దశల వారీగా 5000 మెగావాట్ల సామర్థ్యంతో సంయుక్త భాగ స్వామ్యంలో అయిదు పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు (పి.ఎస్. పి.లు) నిర్మించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్.హెచ్.పి.సి. తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ. యూ.) కుదు ర్చుకోవడం ఏపీ విద్యుత్ రంగంలోనే కీలక ముంద డుగు అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో, నాణ్య మైన విద్యుత్ సరఫరాను అందించేందుకు అంకితభావం, నిబద్ధతను కనబరుస్తూ.. ఆంధ్రప్రదేశ్ ను విద్యుతాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని.. ఈ క్రతువులో మీ భాగస్వామం కీలకమని తాను నమ్ముతున్నానని , , పేరు ప్రతిష్టలు దేశ వ్యాప్తంగా ఇనుమడింప చేసేలా ఏపీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తి గతంగా, సమిష్టిగా అంకిత భావంతో కృాఎషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త ఏడాది సందర్భంగా విద్యుత్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది ముందడుగు వేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీట్రాన్స్కో డైరెక్టర్ శ్రీ ఏకేవీ భాస్కర్, ఏపీజెన్కో డైరెక్టర్ హైడెల్ / ఎఫ్ఏసి శ్రీ ఎం.సుజయ్ కుమార్, డైరెక్టర్ థర్మల్/ఎఫ్ఏసి శ్రీ పి. అశోక్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ హెచ్ఆర్/ఎఫ్ఏసి శ్రీ పి నవీన్ గౌతమ్, ఏపీట్రాన్స్కో , ఏపీజెన్కో చీఫ్ ఇంజనీర్లు, సీజీఎం లు పాల్గొన్నారు.

పురందేశ్వరికి కేంద్ర మంత్రి ?

● ఏపీ, తెలంగాణాకు కొత్త అధ్యక్షులు ● సుజనా చౌదరికి పార్టీ అధ్యక్ష పదవి ● పార్టీలో ఊహాగానాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు వురందేశ్వరి కేంద్ర మంత్రి కానున్నారా? ఆమె స్థానంలో పార్టీకి కొత్త చీఫ్ వస్తున్నారా? అంటే కమలనాయకులు ఔననే అంటున్నారు. త్వరలో బిజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, జాతీయ కార్యవర్గంతోపాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులు వస్తారనే టాక్ నడుస్తోంది.

ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా రాజమండ్ర ఎంపీ వురందేశ్వరి వ్యవహరస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలోనే రాష్ట్ర బీజేపీ కూటమి కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. అంతకుముందు ప్రభుత్వంపై వెన్నుచూపని పోరాటం చేసిన వురందేశ్వర.. బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లను గెలుచుకున్నారు. పోటి చేసిన స్థానాల్లో రెండు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో మాత్రమే బీజేపీ ఓడిపోయింది. ఇక ఎన్నికలు అయిన అనంతరం వురందేశ్వరికి కేంద్ర మంత్రి వర్గంలో చోదిస్తారని భావించాను. కానీ, అధిష్టానం అనూహ్యంగా నరసావురం ఎంపి భూపతిరాజు శ్రీనివాసవర్మను కేంద్ర సహాయ మంత్రిగా చాన్స్ ఇచ్చింది. ఇక సంక్రాంతి తర్వాత జరిగే విస్తరణలో వురందేశ్వరికి మంత్రి యోగం పట్టనుందని అంటున్నారు.

ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా కేంద్ర మంత్రవర్గంలో దేరడంతో పార్టీకి నూతన అధ్యక్షుడిని నియమించాల్సివుంది. అదే విధంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా కేంద్ర మంత్రివర్గంలో ఉండటంతో ఆ రాష్ట్రానికి కొత్తగా అధ్యక్షుడిని నియమిస్తారని చాలా కాలంగా ప్రచారం ఉంది. అదే విధంగా ఏపీకి కొత్త అధ్యక్షుడిని నియమించి వురందేశ్వరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకుంటారని దెబుతున్నారు. ఏపి బీజేపీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం పలువురి పేర్లు పరిశీలిస్తోందని దెబుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ సూరన్, పార్టీ సీనియర్ నేత వురిఘుళ్ల రఘురామ్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. సుజనా చౌదరి 2014 18 వరకు మోదీ మంత్రివర్గంలో సైన్స్ అండ్ దేశ్సాలజీ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరారు.

అదే విధంగా ఆదోని ఎమ్మె ఎమ్మెల్యే పార్థసారథి. ప్రస్తుతం పార్టీ వాయిస్ ను బలంగా వినిపించడంలో ముందున్నారు. మరోనేత మాజీ ఎమ్మెల్సీ పీవీఎస్ మారవ్ తొలి నుంచి పార్టీనే నమ్ముకుని ఉన్నారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడే నేతగా ఆయనకు గుర్తింవు ఉంది. ఇదేకోవలో సీనియర్ నేత వురిఘు రఘురామ్ కు ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు ఉన్నాయి. అయితే రఘురామ్ తప్పించి మిగిలిన ముగ్గురో మధ్య ఎక్కువ పొటీ ఉందని అంటున్నారు. మరోవైవు కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి రాష్ట్ర క్యాబినెట్ పదవిని ఆశించారు. అందువల్ల ఆయనకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తోంది. అయితే ఆయన పార్టీ బాధ్యతలు తీసుకోడానికి సిద్ధపడతారా? అన్నది సందేహస్పదంగా మారింది. మిగిలిన ఇద్దరిలో పార్థసారథి లేక మాధవ్ ల్లో ఎవరో ఒకడు పార్టీ కొత్త అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని సమాచారం.

సీఎం హామీ ఇచ్చారు

కలెక్టర్ అమలు చేశారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యల్లమంద గ్రామ వాస్తమ్యలు ఉల్లంగుల ఏడు కొండలు కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, వ్యాపారం చేసుకు నేందుకు సహకారం అందిస్తామని ముఖ్య మంత్రి చంద్ర బాబు ఇచ్చిన హామీని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెంటనే అమలు చేశారు.బుధవారం ఉదయం ఏడుకొండలు ఇంటిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సందర్శించి ఎయిర్ కంప్రెషర్ ను అందజేశారు. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఉల్లంగుల ఏడుకొండలుకు ఇంటివద్దే పింఛను అందజేసి, వారి కుటుంబ సభ్యులకు స్వయంగా కాఫీ తయారు చేసి మరీ ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా ఏడుకొండలు కుటుంబ పరిస్థితులపై ఆరా తీసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల చెక్కును ప్రజా వేదిక వద్దే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అప్పటికప్పుడే అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉత్తరాంధ్ర బీసీ నాయకుడు గొర్రిపాటి వారి పేరును తాటివూడికి వునరుద్ధరణ పై కొప్పుల వెలమ కన్వీనర్ కూనిరెడ్డి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం కన్వీనర్ కూనిరెడ్డి మాట్లాడుతూ బీసీల పట్ల చంద్రబాబు నాయుడు కు ఉన్న నిబద్ధతను మరోసారి రుజువు చేసుకున్నారు. తాటివూడి జలాశయానికి గొర్రిపాటి వారి సేవలను గుర్తించి వారి పేరును వునరుద్ధరిస్తూ నేడు జీవో విడుదల చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా కొప్పుల వెలమలు ధన్యవాదాలు చెప్తుకుం టున్నారు. తాటివూడి జలాశయ నిర్మాణంలో గొర్రిపాటి వారి కృాఎషి మరువలేనిది. తాటివూడి ద్వారా 16 వేల ఎకరాలకు సాగునీరు, నాటి విశాఖ పట్టణానికి మంచినీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత గొర్రిపాటి బుచ్చి అప్పారావు గారిది. గత వైసీపీ ప్రభుత్వం జలాశయాలకు పెట్టిన మొత్తం పేర్లను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో పట్ల ఉత్తరాంధ్ర బీసీలు నిరాశకు గురయ్యారు. గొర్రిపాటి వారి పేరును తిరిగి పెట్టాలని కోరుతూ పార్టీల కతీతంగా రాజకీయ నాయకులు కోరుకోవడం ప్రభుత్వానికి వినతులు ఇవ్వడం పెద్ద ఎత్తున జరిగాయి. తాటివూడి జలాశయం పై గజపతినగరం స్థానిక శాసన సభ్యులు , రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ కృాఎషి మరువలేనిది. ఎస్.కోట శాసన సభ్యులు శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావనకు తెచ్చి గొర్రిపాటి వారు గొప్పతనాన్ని అందరికీ తెలియచెప్పి ఘనత వహించారు. పార్టీలకు అతీతంగా జామి చుట్టుపక్కల రాజకీయ ప్రముఖులు నిరసనలు చేపట్టడంతో గొర్రిపాటి వారి పేరు ప్రపంచానికి తెలిసింది.

రజకుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

సి. సావిత్రి, చైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రజకులను అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సి. సావిత్రి తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత చైర్ పర్సన్ గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇలా ఎంపికైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింవును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వ్యాఎత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షావులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృ ఎత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారవు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృఎద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 2014-19 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృఎద్ధిని తుంగలో తొక్కిందన్నారు. శాసనసభ్యులు గళ్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి నా శుభాకాంక్షలన్నారు.

కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. నా పంతుగా రజకుల హక్కుల ను ప్రభుత్వం దృఎష్టికి తీసుకెళ్తామన్నారు. రజకుల అభివృఎద్ధి కి ప్రతి ఒక్క డైరెక్టర్ ఖచ్చితంగా పనిచేయా లన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం చైర్ పర్సన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎస్సీ వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ వినతుల స్వీకరణ

● కర్నూల్‌లో కలెక్టరేట్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ● మూడంచెల భద్రత మధ్యలోనికి అనుమతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : షెడ్యూల్డ్ కులముల ఉపవర్గీకరణపై ప్రజలు, వివిధ కుల సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు, వినితుల స్వీకరణలో భాగంగా గురువారం కర్నూల్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మాన్ కమిటీ.. సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూల్ కలెక్టరేట్ కి వివిధ షెడ్యూల్డ్ కులాలకు చెందిన కుల సంఘం నాయకులు, ఇతరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడంచెల భద్రత మధ్య టోకెన్లు ఇచ్చిన వారిని మాత్రమే కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలోకి అనుమతించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఏబీసీడీలు చేయాలా వద్దా.. చేస్తే ఎవరికి ఎంత పర్సంటేజీ.. అన్న అంశంపై ప్రధానంగా వినతులను ఆయా కుల సంఘాల నుంచి తీసుకోవడం జరిగింది.

కుల సంఘం నేతల అభిప్రాయాలు : వన్ మ్యాన్ కమిషన్ కాకుండా, త్రీ మ్యాన్ కమిషన్ ను నియమించాలని, రాష్ట్రంలో రిజర్వేషన్లు విభజించేందుకు ఏర్పాటు చేసిన వన్ మ్యాన్ కమిషన్ రద్దు చేయాలని మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న దళితులకు 25శాతం రిజర్వేషన్లను అమలు చెయ్యాలి. పంజాబ్ రాష్ట్రంలో జరుగుతున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్న మందక్రిష్ణ ఈ రాష్ట్రంలో అమలు కావాలంటే ఎందుకు ఒప్పుకోవడం లేదు. పంజాబ్ రాష్ట్రంలో 25శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుంది. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా 25శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలి. మంద కృా ఎష్ణ మాదిగ దళితుల అభివృఎద్ధిని ఎందుకు ఓర్చుకోలేకపోతున్నాడో అర్థం కావడం లేదని ప్రశ్నించారు.

మాదాసి కురువను అనుమతించవద్దు : ఏబీసీ వర్గీకరణలో మాదాసి కురువను అనుమతించవద్దని.. మాల మహానాడుకు చెందిన కొందరు నేతలు డిమాండ్ చేశారు. వినతులు స్వీకరించే వద్ద వారికి టోకెన్లు ఇవ్వవద్దని నిరసనకు దిగారు. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

బుడగజంగాలను ఎస్సీలో చేర్చాలి : 2008కి పూర్వం ఎస్సీలుగా ఉన్న బుడగ జంగాలను తిరిగి ఎస్సీలుగా గుర్తించాలని బుడగ జంగం రాష్ట్ర నాయకులు మనోహర్ డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. బుడగ జంగాలు పడుతున్న ఇబ్బందులను కమిషన్ దృఎష్టికి తెచ్చారు.

మరి కొంతకాలం బోరగడ్డ జైలులోనే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వైసీపీ సానుభూతి పరుడిగా పేరున్న రౌడీ షీటర్ బోరుగడ్

త్వరలోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు

● ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి ● స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: త్వరలోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
ఈ సందర్భంగా, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలనే సంకల్పంతో, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు. గురువారం, సిద్దిపేట జిల్లాలోని కోహెడ్ లో పర్యటించిన ఆయన, అక్కడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ఈ సమావేశంలో, లోకల్ బాడీ ఎలక్షన్ల కోసం ప్రస్తుతం నుంచే పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా పనిచేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల మధ్యలోతుగా పంచుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజల కష్టాలు, అవసరాలను ధ్యానిష్టిలో ఉంచుకొని వారి మధ్య పోటీ చేయాలి.
రైతులకు, వ్యవసాయానికి సహాయంగా ప్రభుత్వం రూ. 30 వేల కోట్లను కేటాయించిందని, తద్వారా రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్లో 250 పడకల హాస్పిటల్ను మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఆయన చెప్పినట్లుగా, అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు ప్రజాభవన్‌లో సంచార చేపల విక్రయ

వాహనాల ప్రారంభం

ప్రారంభించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తుంది. ఈ క్రమంలో మంత్రి సీతక్క రేపు సంచార చేపల విక్రయ వాహనాలను ప్రారంభించనున్నారు. ప్రజా భవన్ వేదికగా ఉదయం 9.30 గంటలకు మంత్రి వాహనాలను ప్రారంభించనున్నారు. తొలి విడతలో 25 వాహనాలను లబ్ధిదారులకు అందచేయనున్నారు మంత్రి సీతక్క. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద సెర్ప్ ద్వారా స్వయం సహాయక బ్యాఎందాలకు సంచార చేపల విక్రయ వాహనాలను అందజేయనున్నారు. చేపల విక్రయంలో ఉన్న ఆసక్తి గల ఎస్టెష్టి లను జిల్లా మత్స్య అధికారులు, డిఆర్డిఓలు ఎంపిక చేశారు. పచ్చి చేపలతో పాటు చేపల వంటకాలను విక్రయించేలా సంచార చేపల విక్రయ వాహనాలు ఉండనున్నాయి. వాహనాల్లో చేపలు, వంటకాలు తయారీ చేసి మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో విక్రయించే సౌకర్యం ఉంది. మొదటి దశలో జిల్లాకు ఒక వాహనం చొప్పున 32 వాహనాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.10 లక్షలు.. ఫ్యాబ్రికేషన్స్తో కలిపి రూ. 10.38 లక్షలు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంతో అనుసంధానం చేసి.. 60 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల రూపాయలకే మహిళా సంఘాలకు కేటాయించనున్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాల రూపంలో సెర్ప్ సమకూర్చనున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక వురోగాభివృద్ధికి మొబైల్ ఫిష్ రిటైయిల్ అవుట్ లెట్స్ దోహదపడనున్నాయి.

సాగు చేసే ప్రతి రైతుకు భరోసా

● రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం ● ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
● రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింవ, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డివ్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది. కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు.
జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. పలు కీలక అంశాలపై కమిటీ చర్చించింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే రైతు భరోసా విధివిధానాలపై చర్చ కొలిక్కిరాలేదు. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలనే దానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. ఎంత సీలింగ్ పెట్టాలి అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. కాగా ఈనెల 4న కేబినెట్ ముందు సబ్ కమిటీ నివేదిక ఉంచనుంది. అయితే సీఎం రేవంతడ్డితో సబ్ కమిటీ సమావేశమై విధివిధానాలు ఖరారు చేయాలని నిర్ణయం తీసుకుంది. మరోవైవు సంక్రాంతికి రైతు భరోసా ప్రారంభమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలో విధివిధానాలను సబ్ కమిటీ ఫైనల్ చేస్తుందని అన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ గురువారం కోహెడ, కరీంనగర్లోని చిగురుమామిడిలో కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంతడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సంక్రాంతికి రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు.
ప్రతి కార్యకర్త పట్టుదలతో పార్టీ గెలువు కోసం పని చేయాలని పిలువునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింవులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింవులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృఎషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృఎషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పార్టీ శ్రేణులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు బంజారాహిల్స్ లోని మంత్రుల సముదాయం నందు గల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వూల మొక్కను అందజేసి మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సంజీవరావు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనింద్ర కుమార్, కూకట్ పల్లి మాజీ ఉపాధ్యక్షులు ర్మ్మే, విజయమ్మ, శ్రీధర్ చారి, బాబురావు, రామక్కాఎష్టారెడ్డి, గిరి నాయుడు, రాజు, ఏ. ప్రకాష్, వెంకటేష్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు, మంత్రి గారు వారిని ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు, పార్టీని మరింత అభివృఎద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృఎషి చేయాలన్నారు, అదేవిధంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శ్రీ శేరి సతీష్ రెడ్డి మంత్రితో ప్రత్యేక సమావేశం నియోజకవర్గంలోని పలు సమస్యలను పలు అభివృఎద్ధి పనుల గురించి వారి ధ్యానిష్టికి తీసుకు వెళ్లడం జరిగింది పరిష్కారానికి కృఎషి చేస్తానని మంత్రిగారు చెప్పారని వారన్నారు.

దీప్తికి అర్జున అవార్డు ప్రకటించడంపై మంత్రి సురేఖ హర్షం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కుంగి పోకుండా, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ అన్నారు. దీప్తి జీవాంజికి తమ సహకారం ఎల్లవేళలా వుంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. లంగాణ రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేత్యాఎత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యాచరణలో భాగంగా ఈ మధ్యే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. సీఎం కప్ పేరుతో పోటీలు నిర్వహించి గ్రామీణుల్లో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామని అన్నారు. త్వరలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకువచ్చి దేశంలోనే క్రీడల రాజధానికిగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

కేటీఆర్ తప్పు చేయకపోతే నిర్దోషిగా నిరూపించుకోండి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పాన్ ఇండియా స్టార్ వుష్ప (అల్లు అర్జున్) అరెస్టో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాన్ ఇండియా సీఎం అయ్యారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అలైన్మెంట్ మార్చి రైతులను మోసం చేయాలని బీఆర్ఎస్ ప్లాన్ చేసిందని ఎంపీ దుయ్యబట్టారు.
ఆర్ఆర్ఆర్ విషయంలో దోచుకునే, దాచుకునే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదని అభిప్రాయపడ్డారు. 7 వేల కోట్ల ప్రాజెక్టు.. కానీ కాస్ట్ కంటే ఎక్కువ 12 వేల కోట్లు తిన్నారని కేటీఆర్ అంటున్నారు.. కేటీఆర్ పిచ్చి మాటలు చూస్తే.. భయం వెంటాడుతుంది అని తెలిసిపోతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రతిపక్షాన్ని బతికిస్తుంది.. వాళ్ల లాగా తప్పుడు కేసులు బనాయించే పార్టీ కాదని పేర్కొన్నారు. తమ తప్పులు ఉంటే ప్రతిపక్షాలు హెచ్చరించాలి తప్ప.. కేవలం రాజకీయం కోసమే మాట్లాడుతు న్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేటీఆర్, హరీష్, కవిత ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎంపీ చామల ఆరోపించారు. కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ కేసు పై ఒక్కో రోజు ఒక్కో స్టేట్మెంట్ ఇస్తున్నాడు.. రూ.56 కోట్లు బదిలీ చేసింది వాస్తవం అంటావు.. అవినీతి లేదు అంటావు.. రూపాయి కూడా ట్రాన్స్ఫర్ జరగలేదు అంటావు.. మొదట్లో నేనే అరవింద్ కుమార్కి డబ్బులు విడుదల చేయండని అన్నారు.. తర్వాత నాకేం సంబంధం అంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తప్పు చేస్తే.. కచ్చితంగా జైలుకు వెళ్తారని ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ హయములో ఐఏఎస్ అధికారులకు సింగల్ విండో ద్వారా ఆదేశాలు వెళ్ళేవి.. తమ హయంలో మల్టీఫుల్ నుండి ఆదేశాలు ఐఏఎస్లకు ఆదేశాలు వెళ్తాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యా రంగంలో నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యారంగంలో మహబూబ్ నగర్ రాష్ట్రంలోనే నంబర్ వన్గా ఉండాలన్న ఉద్దేశంతో ఎన్నో చేశామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ విద్యా నిధిని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పేరున బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేసినట్లు చెప్పారు. విద్యార్థులు అనేక విషయాల్లో రాణించేందుకు తక్షణమే ఆర్థిక సాయం కోసం ఇది పని చేస్తుందన్నారు. దీనికి ఎవరైనా సాయం చేయవచ్చని.. నేరుగా అకౌంట్కు డబ్బులు వేయవచ్చాన్నారు. మన జిల్లా విద్యాపరంగా.. ఉపాధి పరంగా ఎంతో వెనకబడింది.. పేరుకు లిటరసీ పెరిగినా.. ఉపాధి పరంగా వెనకబడింది అని అన్నారు. గతంలోనే డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతీ రెండు వార్డులకు ఓ లర్నింగ్ సెంటర్ పెడతామన్నారు. అక్కడే ఉన్నత చదువులు చదివిన వారితో కోచింగ్ ఇప్పిస్తామన్నారు. నా వేతనం నుంచి ప్రతీ నెలా లక్ష రూపాయలు విద్యానిధికి డొనేట్ చేస్తా.. ఇలా నేను యాభై లక్షలు సమకూరుస్తా. నాకు శాల్స్ బదులుగా.. విద్యానిధికి డొనేట్ చేయండి. నా లక్ష్యం ప్రతీ ఏడూ రెండు కోట్ల రూపాయల నిధిని సమకూర్చాలని అని వెల్లడించారు. తద్వారా విద్యకు సంబంధించిన ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం ఈ నిధిని ఖర్చు చేస్తామన్నారు. వేల మంది విద్యార్థులకు ఓ దారి చూపాలన్నదే లక్ష్యమన్నారు. ఇక్కడి మేధావులను అభివృఎద్ధిలో భాగస్వామ్యులను చేయాలని కూడా ఈ ప్రక్రియ తీసుకున్నామన్నారు. రేవు నా వుట్టిన రోజున ఎలాంటి ఫ్లెక్సీ కట్టొద్దు.. దానికి అయ్యే ఖర్చు విద్యానిధికి విరాళంగా ఇవ్వండి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతలు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.

మంత్రుల కుంభకోణాలు

ఏలేటి మహేశ్వర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని వేల కోట్ల కుంభకోణాలు జరిగాయని.. వాటిని త్వరలో బయట పెడతామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఇందులో మంత్రులు ఎవరెవరు ఇన్వాల్ అయ్యారో ఆధారాలతో సహా చెబుతామని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూస్తామని అన్నారు. రేవంత్ రెడ్డీ సినిమా డైలాగ్లకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధుపై తన విధి విధానాలు ఏందో చెప్పిందని అన్నారు. రాష్ట్ర రైతాంగం మీద కాంగ్రెస్ ప్రభుత్వ విధి విధానాలు ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. రైతు సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫల అయిందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం లేదని ఆరోపించారు. గురువారం హైదరాబాద్లోని బీజేపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... గడిచిన ఏడాది అంత కాంగ్రెస్ మోసాల సంవత్సరమని విమర్శించారు. కొత్త ఏడాదిలో అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి బుద్ధి అలవరచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఇచ్చిన మొదటి హామీ రైతు రుణమాఫీ అని చెప్పారు. డివ్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లేనిపోని గొప్పలు చెబుతున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు కూలీలకు కేటాయించిన నిధులు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నించారు. 15లక్షల మంది ఉన్నట్లు రెవెన్యూ మంత్రి లెక్కలు చెప్పి చేతులు దులువుకున్నారని విమర్శించారు. రూ. 9వేల కోట్లను డిసెంబర్ 28వ తేదీలోగా రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పి సబ్ కమిటీ ఏర్పాటు చేశారని అన్నారు. ఇందుకోసం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సబ్ కమిటీ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కమిటీ నివేదికను ప్రభుత్వానికి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎల్లుండి జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రబీ అయిపొయింది.. ఖరీఫ్లో రైతులకు ఎలాంటి ప్రోత్సాహం ఇస్తారో కేబినెట్లో నిర్ణయం తీసుకోవాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

తెలంగాణలో పంచాయతీ కార్మికులకు ఇక అకౌంట్లలో జీతాలు

● ఇప్పటికే బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించిన పంచాయతీ రాజ్ శాఖ ● గతంలో గ్రామ పంచాయతీల నుంచి చెల్లింపులు.. పలు ఇబ్బందులు ● జనవరి నెల నుంచే అకౌంట్లో వేతనాలు..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తీరనున్న 48 వేల మంది కష్టాలు
హైదరాబాద్ : రాష్ట్రంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇక నుంచి నెలనెలా జీతాలు వారి అకౌంట్లోనే పడనున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించింది. ఈ నెల నుంచే వారి జీతాలను అకౌంట్లలో జమచేయాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. గతంలో వీరికి గ్రామ పంచాయతీల నుంచి జీతాలు ఇచ్చేవారు. దీనివల్ల సమస్యలు తలెత్తేవి. పంచాయతీ కార్యదర్శులు సమయానికి జీతాలు ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారి కుటుంబాలను పోషించడం కష్టంగా మారేది. ఇప్పుడు నేరుగా అకౌంట్లోనే డబ్బులు జమకానుండడంతో పారిశుధ్య కార్మికులు ఏండ్లుగా ఎదుర్కొన్న సమస్య పరిష్కారం కానున్నది..రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ సేకరించినట్టు తెలిసింది. వాటిని ఈ- పంచాయత్ వెబ్సైట్లో నమోదు చేసినట్టు సమాచారం. రాష్ట్రంలో 32 జిల్లా పరిషత్లు, 620 మండల పరిషత్లు, 12,769 గ్రామ పంచాయతీల్లో 48 వేల పైచిలుకు మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. జీతాలు సరిగా ఇవ్వడం లేదని, పనిభారం ఎక్కువగా ఉందని కొందరు కార్మికులు వెళ్లిపోతుం డగా.. వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం లేదు. సరైన సంఖ్య తేలక ఏటా జీతాల చెల్లింవులకు బడ్జెట్ కేటాయింవులు సరిగా జరగడం లేదు. ఒక్కోసారి 3 నెలలపాటు జీతాలు అందట్లేదు. ఈ సమస్యల నేపథ్యంలో వారందరి వివరాలు పక్కాగా నమోదు చేయాలని పంచాయతీరాజ్శాఖ నిర్ణయించింది.

బీసీలకు భిక్షం వద్దు

రాజ్యాంగబద్ధమైన హక్కులు కావాలి

● పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి
● విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహా సభలు - జనవరి 08న చలో హైదరాబాద్
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు భిక్షం వద్దని, రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృఎష్ణయ్య డిమాండ్ చేశారు. పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది బీసీ ఉద్యోగుల మహాసభ జనవరి 8వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, .కృఎష్ణయ్య ప్రకటించారు. గురువారం నాడు జరిగిన బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృఎష్ణ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో కృఎష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలోని 24 డైరక్టర్లలో 12 మందిని బీసీలనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ బద్ధమైన హక్కు అని తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ప్రమోషన్లలో జరిగిన అవకతవకలను సరిచేయాలని ప్రభుత్వానికి సూచించారు. కాగా.. విద్యుత్ సంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలైన క్రింది డిమాండ్లపై మహాసభ తీర్మానించనుంది. ఇదే కార్యక్రమంలో 2025 సంవత్సరానికి చెందిన డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కర జరుగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ కృఎష్ణయ్య అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరియు రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ లోక్సభ సభ్యులు ఇతర ఉన్నత అధికారులు పాల్గొననున్నారు. కావున, రాష్ట్ర నలు మూలల నుండి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, ఎం అశోక్ కుమార్, డాక్టర్ చంద్రుడు, పి యాదగిరి, మారం శ్రీనివాస్, నీలారవు రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

భరోసాకు షరతులా..?

సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడువులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు.కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్ప

సూర్య
విజయవాడ
శుక్రవారం
3 జనవరి 2025
4

సంపాదకీయం

suryaeditpage@gmail.com

శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉంది. శారీరకంగా ఆరోగ్యం మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. అలాగే మానసిక దృఢత్వం అనేక రకాల శారీరక అనారోగ్యాలను దూరం చేస్తుంది. మానసిక అనారోగ్యం జీవసంబంధ వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. సుస్థిరమైన మనస్సు సుస్థిర శరీరంలో ఉంటుంది. ఆరోగ్యం అంటే " కేవలం ఏదైనా ఒక వ్యాధి లేకపోవడమే కాదని, శారీరక, మానసిక, సాంఘిక, ఆధ్యాత్మిక కుశలత " అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది. జనవరి 3 అంతర్జాతీయ శారీరక, మానసిక శ్రేయస్సు దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుతారు. ఆరోగ్యకరమైన మనస్సు, భావోద్వేగాలు శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో ఈ రోజున చర్చిస్తారు. మనస్సు, శరీరం మొత్తం ఆరోగ్యం శ్రేయస్సులో సమగ్ర పాత్ర పోషిస్తుంది. మన భావోద్వేగాలు, ఉద్దేశ్యాలు, ఆధ్యాత్మికత, అనుభవాలు, లక్ష్యాలు, నమ్మకాలు, అలవాట్లు, చర్యలు అన్నీ మనస్సు, శరీర సామరస్యం మొత్తం ఆరోగ్యంపై ముఖ్యమైన ప్రభావాన్ని చూపుతాయి. అందుకే ప్రతి సంవత్సరం ప్రారంభంలో ఈ ఈరోజును జరుపుతారు.

శరీరం కొన్ని అవయవ నిర్మాణాల సముదాయం. మన కళ్ళకు భౌతికంగా కనబడుతుంది. మనసు అనేది వ్యక్తి యొక్క భావోద్వేగాలు, అనుభూతులు, కోరికలు కలిగించేది. ఏదైనా వస్తువు లేదా జీవరాశిపై ప్రేమ లేదా ద్వేషం

ఆరోగ్యానికి శారీరక మానసిక శ్రేయస్సే మహాభాగ్యం !

కలిగించే ఒక అంతరాళం. ప్రతి మనిషి యొక్క భావాలు, అనుభూతులు, అభిప్రాయాలు వారి వారి మనసు, అది ఆలోచించే విధానంపై ఆధారపడి ఉంటుంది. అందుకే ఎవరి ఆలోచనలు వారివి. మనిషి ప్రవర్తన, నడవడి వారి మానసిక స్థితిని తెలియజేస్తుంది. మంచి మానసిక ఆరోగ్యం ఒత్తిడిని నిర్వహించడానికి, ఇతరులతో సంబంధం కలిగి ఉండటానికి, సరైన నిర్ణయాలు తీసుకోడానికి వ్యక్తులకు సహాయపడుతుంది. ఆధునిక జీవితంలో అనేక ఒత్తిడిలు ఉంటున్నాయి. ఇది తరచుగా మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బ తీయడానికి అవకాశం ఎక్కువగా ఉంది. దేశాభివృద్ధిలో ఆ దేశ ప్రజల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కీలకపాత్రను పోషిస్తుందనేది నిస్సందేహం. మానవుడు సంఘ జీవి. ఇప్పుడు పరుగు ఉరుకుల జీవితంలో ఇంటి కంటే పనిచేసే ప్రదేశంలోనే ఎక్కువగా ఉంటున్నాం. పనిచేసే ప్రదేశంలో ప్రత్యేకంగా మహిళలు వివక్షత, వేధింపులకు గురవకుండా సురక్షితమైన ఆరోగ్యకరమైన పనివాతావరణం కల్పించి ఉద్యోగులు మానసిక ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత అక్కడ యాజమాన్యం మీద ఉంది. ఆరోగ్యకరమైన పని వాతావరణం మరింత ఉత్సాహంగా పనిచేసే వీలుకల్పిస్తుంది. ఆరోగ్యంలో మానసిక ఆరోగ్యం ఒక భాగం. మానవ శ్రేయస్సులో ప్రధాన అంశం. ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి ఇది దోహదపడే కారణాన మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. మంచి మానసిక ఆరోగ్యం లేకుండా రోజువారీ ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కోవడం కష్టంతో కూడుకున్న పని. జీవితంలో ప్రతికూల పరిణామాలు లేకుండా ఉండేందుకు మానసికంగా ఆరోగ్యం ప్రధానమైనది. ఇది వ్యక్తి మానసిక శ్రేయస్సుకు పునాది లాంటిది. ఇది జ్ఞానం, అవగాహన, ప్రవర్తనలను ప్రభావితం చేస్తుంది. సామాజికంగా ఒక వ్యక్తి సవాళ్ల ను ఎదుర్కోడానికి, జీవనవృద్ధికి, సానుకూల సంబంధాలు ఏర్పాటుకు, సరైన నిర్ణయాలు తీసుకోడానికి మానసిక ఆరోగ్యం అంత్యంతా వశ్యకం. మానసిక అనారోగ్యం గుండె, నాడీ సంబంధిత వ్యాధులను కలుగ జేస్తుం ది. వ్యాధినిరోధక శక్తిని క్షీణింపజేస్తుంది. సాంఘిక సమస్యలతో పాటుగా ఒత్తిడి, నిరాశ, నిస్పృహ, ఆందోళనలకు కారణమవుతుంది. జాతీయ నేర గణాంక రికార్డు బ్యూరో ప్రకారం మనదేశంలో 2022లో 1,71,000 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఆత్మహత్య ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఆందోళన, నిరాశకు ఒత్తిడికి గురైన వారే ఉంటున్నారు.

తొంభై శాతం మానసిక అనారోగ్యాలకు ఒత్తిడే కారణమని అంతర్జాతీయ పరిశోధనలు తెలుపుతున్నాయి. అన్యాయానికి హింసకు చీత్కారాలకు గురవడం, పేదరికం, అసమా నతలు, వివక్షతలు, లింగ అసమానతలు, ఆస్తుల దురాక్రమణ, బెదిరింపులు, ఆర్థికమాం ద్యం, వ్యాధులవ్యాప్తి, బలవంతపు వలసలు, వాతావరణ సంక్షోభాలు, పట్టణీకరణ, వలసలు, శారీరక దండన, దీర్ఘకాలిక అనారోగ్యాలు, వ్యాపార నష్టాలు, అప్పులు, కుటుంబ నిర్లక్ష్యం, అధికపని ఒత్తిడి మానసిక అనారోగ్యాన్ని కలిగించే కారకాలు.

పనిచేసే వ్యక్తి సామర్థ్యానికి తీవ్రంగా ఆటంకం కలిగిస్తుంది. మానవ సంబంధాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇతరులకు హాని కలిగించే పరిస్థితులు కలిగి ఉంటారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి లోపిస్తుంది. నేర ప్రవృత్తి పెరుగుతుంది. మత్తుకు బానిసలవుతారు. మానసిక ఆరోగ్య సమస్యలున్న వారు వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా సమాజం మీద కూడా పడుతుంది. వారి పనితీరు తగ్గడం మూలాన గణనీయమైన ఉత్పాదకత నష్టాలకు దారితీస్తాయి. ఇది దేశ జిడిపి తగ్గడానికి అవకాశం ఉంటుంది. కుటుంబ ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరిగి పేదరికంలోకి నెట్టబడతారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. అత్యంత తీవ్రమైన స్థితిలో ఆత్మహత్యలుకు కూడా పాల్పడతారు. జీవితకాలం తగ్గుతుంది.చిన్న చిన్న విజయాలను ఆస్వాదించాలి. మన పరిధిలో లేనిదాని కోసం ఆలోచించ గూడదు. అపరాధ భావన లేకుండా కొంత మందికి "నో" చెప్పాలి. శారీరక వ్యాయామాలుతో పాటు యోగ, ధ్యానం వంటి మానసిక వ్యాయామాలు కూడా చేయాలి. అధిక ఒత్తడిని తగ్గించుకోవాలి. మద్యం, డ్రగ్స్ వాటి జోలికి వెళ్ళకూడదు. కుటుంబంతో కొంత సమయం గడపాలి. సరైన నిద్ర, తగినంత విశ్రాంతి ఉండాలి. పోషకాహారం తీసుకోవాలి. ఇక సామాజికంగా ప్రభుత్వాలు, స్వంచంద సంస్థలు వివిధ మానసిక ఆరోగ్య పరిస్థితులు వాటి నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ప్రజలకు తెలియజేయాలి. మానసిక రుగ్మతలతో బాధ పడుతున్న వారిపై వివక్ష చూపకుండా తగిన వైద్యాన్ని అందించాలి. వీటన్నింటికీ సమాజం, కుటుంబం సహకరించాలి.

గ్రామీణ ఆవిష్కరణల ప్రోత్సాహమే స్థిరమైన అభివృద్ధి

డా. ముచ్చకోట. సురేష్ బాబు
9989988912

■ సాంకేతిక పరిజ్ఞానాన్ని నేరుగా గ్రామీణ వర్గాలకు అందించాలి ■ రూరల్ టెక్నాలజీ పార్కుల "డిమాండ్-ఆధారిత" పరిష్కారాలపై దృష్టి పెట్టాలి ■ అట్టడుగు కమ్యూనిటీల సమస్యలను పరిష్కరిష్కరాలపై ఆలోచన కావాలి ■ గ్రామీణ ప్రాంతాలు వృద్ధికి విభిన్న ఆర్థిక చోదకాల ను అందించాలి ■ నివేదికలు, కేస్ స్టడీస్, నెట్వర్క్ ద్వారా, సబ్సిడీలు మరియు రంగ-నిర్దిష్ట విధానాలకు ప్రోత్సాహమివ్వాలి

జనాభాలో గణనీయమైన భాగం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే దేశంలో, సాంకేతిక పురోగతి పట్టణ కేంద్రాలకే పరిమితం కాకుండా చూసుకోవడం చాలా కీలకం. సాంకేతిక పరిజ్ఞానాన్ని నేరుగా గ్రామీణ వర్గాలకు అందించడం, వారి నిర్దిష్ట సవాళ్లను పరిష్కరించడం మరియు స్థిరమైన అభివృద్ధికి అవకాశాలను అన్లాక్ చేయడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించడంలో గ్రామీణ ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఆవిష్కరణలు గ్రామీణ ప్రాంతాల ప్రత్యేక సాంకేతిక అవసరాలను గుర్తిస్తూ సులభతరం చేస్తాయి. రూరల్ టెక్నాలజీ పార్కులు కేవలం పరిష్కారాలను కనిపెట్టడం లేదుబీ వారు ప్రభుత్వ ఏజెన్సీలు, స్వచ్ఛంద సంస్థలు మరియు విద్యాసంస్థలతో సహకరిస్తూ అట్టడుగు స్థాయి అమలు కోసం ఇప్పటికే ఉన్న సాంకేతికతలను స్వీకరించాలి. రూరల్ టెక్నాలజీ పార్కులు "డిమాండ్-ఆధారిత" పరిష్కారాలపై దృష్టి సారిస్తాయి, అట్టడుగున ఉన్న కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం మరియు సాంకేతికత అంతరాయం కలిగించే బదులు శక్తినిచ్చేలా చూసుకోవడం.

స్థానిక వ్యవసాయానికి తోడ్పాటునందిస్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహిస్తూ, ఉపయోగించని మైనర్ మిల్లెట్ల కోసం రూపొందించిన డీ-హస్కింగ్ యంత్రాల అభివృద్ధి దీనికి ఉదాహరణ. రూరల్ టెక్నాలజీ పార్కులు నీటి నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధనం మరియు కుటీర పరిశ్రమలు వంటి గ్రామీణ జీవితంలోని ఇతర క్లిష్టమైన అంశాలకు కూడా తమ ప్రభావాన్ని విస్తరింపజేస్తాయి. స్వచ్ఛమైన నీటికి పరిమిత ప్రాప్యత ఉన్న మారుమూల గ్రామాలలో, ఆర్టీపీలు స్థానిక పదార్థాలు మరియు పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించుకునే వినూత్న నీటి శుద్దీకరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టవచ్చు.

సాంకేతిక ఆవిష్కరణలతో పాటు, రూరల్ టెక్నాలజీ పార్కులు గ్రామీణ వర్గాలలో నైపుణ్యాభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తాయి. శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్షాప్ల ద్వారా, గ్రామస్తులు స్వయం-విశ్వాసం మరియు వ్యవస్థాపకత యొక్క సంస్కృతిని పెంపొందించడం ద్వారా ప్రవేశపెట్టిన సాంకేతికతలను నిర్వహించడానికి, ప్రతిరూపం చేయడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను కలిగి ఉంటారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలు వృద్ధికి విభిన్న ఆర్థిక చోదకాలపై ఆధారపడి ఉన్నాయి. మెరుగైన కమ్యూనికేషన్లు, పెరిగిన చైతన్యం, భౌగోళిక దూరాలు తగ్గడం ఈ ప్రాంతాలలో ఆర్థిక మార్పుకు చాలా ముఖ్యమైనవి. అవకాశాలను అన్లాక్ చేయడానికి ఇన్వేవేషన్ అవసరం అయితే, గ్రామీణ సెట్టింగ్లలో ప్రేరణలు మరియు ఆవిష్కర్తలు తక్కువగా అన్వేషించబడతారు. ఈ డైనమిక్లను అర్థం చేసుకోవడం ద్వారా, గ్రామీణ ప్రాంతాలు వారి వృద్ధి సామర్థ్యాన్ని బాగా ఉపయోగించుకోవచ్చు అలాగే వారి శ్రేయస్సును మెరుగుపరుస్తాయి, ముఖ్యంగా మహిళలు, యువత, వృద్ధ కార్మికులను నిమగ్నం చేయడం ద్వారా.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఉపయోగించుకునే ప్రాజెక్టులను చేపట్టాలి. నివేదికలు, కేస్ స్టడీస్, నెట్వర్క్ ద్వారా, సబ్సిడీలు మరియు రంగ-నిర్దిష్ట విధానాలకు మించి గ్రామీణ విధానాలను స్థల-ఆధారిత ఆవిష్కరణ వ్యూహం వైపు మళ్లించే సంస్కరణలకు మద్దతు ఇవ్వడానికి విధాన నిర్ణేతలు మెరుగ్గా సన్నద్ధమవుతారు. ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతకు మద్దతునిచ్చేటప్పుడు స్కేల్ డెన్సిటీకి సంబంధించిన సవాళ్లను పరిష్కరించడం ఇందులో ఉంది. విధాన నిర్ణేతలు వైవిధ్యమైన స్థానిక జ్ఞానం, సృజనాత్మకతను స్వీకరించి, సైన్స్ టెక్నాలజీకి అతీతంగా విస్తరించి ఉన్న ఆవిష్కరణల యొక్క విస్తృత దృక్పథాన్ని అవలంబించాలి. ప్రతి జిల్లాలో ఒక బలమైన వాలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేయాలి. సాంప్రదాయ జ్ఞానంలో పాతుకుపోయిన ఆవిష్కరణల ధృవీకరణ, అభివృద్ధిలో నిమగ్నమైన విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పరిశోధనా సంస్థలతో పొదిగే వాణిజ్యీకరణ కోసం స్థానిక వనరులను ఉపయోగించాలి.

ప్రభుత్వం, ఫండింగ్ ఏజెన్సీలు గ్రామీణ ఆవిష్కరణలు మరియు వాటి విస్తృత దత్తతలను ప్రోత్సహించడానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వనరులను కూడా ఉపయోగించాలి. కళాశాల విద్యార్థులకు సామాజిక ఇంటర్న్షిప్లను అందించడం, గ్రామీణ పరిజ్ఞానం గురించి అవగాహన పెంచడం, గ్రామీణ సృజనాత్మకతతో లోతైన సంబంధాన్ని పెంపొందించడం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి.

చివరగా, ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు, ప్రైవేట్ రంగ ఆటగాళ్ళు, వ్యక్తులు మరియు గ్రామీణ సంఘాలతో కూడిన బలమైన, సినర్జిస్టిక్ నెట్వర్క్ను నిర్మించడం చాలా అవసరం. ఈ నెట్వర్క్ విధానం మరియు అమలు ప్రయత్నాలను ప్రభావితం చేయడంలో సహాయపడుతుంది, గ్రామీణ ఆవిష్కరణలు దీర్ఘకాలికంగా స్థిరమైన అభివృద్ధిని నడిపించేలా చేస్తుంది.

అర్వింద్ వైపు బీజేపీ అధిష్టానం మొగ్గు?

■ ఎడతెగని సీరియల్లా తెలంగాణ బిజేపి అధ్యక్ష నియామకం ■ ఆర్ఎస్ఎస్తో పాటు హిందూ సంస్థలు కమలం పార్టీ నిర్ణయాలపై ప్రభావితం ■ వ్యక్తికేంద్రంగా అనూహ్యమైన నిర్ణయాలకు కేరాఫ్ మోడీ, షాలు ■ అయినా సరే నాన్పుడు ధోరణులు పెరుగుతున్నాయి ■ ఈ సారి కచ్చిత నిర్ణయంతోనే తెలంగాణా పార్టీ సారధి నియామకం

- అంబీర్ శ్రీకాంత్,
81859 68059.

బీజేపీ నిజానికి సిద్ధాంతరీత్యా బలమైన నిర్మాణం ఉన్న పార్టీ. ప్రతి నిర్ణయం సిద్ధాంతపరంగా చర్చనీయాంశం అవుతుంటుంది. ఆర్ఎస్ఎస్తో పాటు హిందూ సంస్థలు పార్టీ నిర్ణయాలను ప్రభావితం చేస్తూ ఉంటాయి. కానీ, మోడీ, అమిత్ షా ద్వయం బీజేపీలో కీలకంగా మారినప్పటి నుంచి ఈ పరిస్థితులు మారాయి. వ్యక్తి కంద్రం గా అనూహ్యమైన నిర్ణయాలకు వీరిరువురు తెరతీశారు. అందులో భాగంగానే ఎవరూ ఊహించని నిర్ణయాలు జరుగుతుంటాయి. ఈ క్రమంలోనే పార్టీ బలోపేతం విషయమై తమకున్న అంచనాలు, సమీకరణాల నేపథ్యంలో తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి రావడానికి ఉన్న అవకాశాలను సునిశితంగా పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలోని ప్రభుత్వాన్ని 8 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు అష్టదిగ్బంధనం చేయగల సత్తా ఉన్నవారని పార్టీ సహజంగానే భావిస్తుంది. ఇక నూతన అధ్యక్షుడిగా త్వరలో కొత్త వారొస్తారని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి చెప్పి.. నెలలు గడుస్తున్నా.. నిర్ణయాన్ని నాన్చుతున్నారు. ఇటీవల ఈ విషయమై పేర్లు కొలిక్కి వచ్చినట్లు చర్చ జరుగుతోంది. పార్టీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం..'స్థానిక' ఎలక్షన్లో సత్తా చాటాలంటే సంక్రాంతి తర్వాత నూతన అధ్యక్షుడు తప్పనిసరిగా వస్తారని, ఆ ప్రకారం..నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్కు చాన్స్ ఉందని తెలుస్తోంది.

టీబీజేపీ స్టేట్ చీఫ్ నియామకంపై చర్చ ఏడాదిగా ఎడతెగని సీరియల్లాగా కొనసాగు..తూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ బీసీ నేతను పీసీసీ అధ్యక్షుడిగా నియమించి..'స్థానిక' ఎన్నికలకు బలంగా సమాయత్తమవుతున్నది. ఈ క్రమంలోనే తెలంగాణలో ప్రతిపక్ష పాత్రను అశిస్తున్న బీజేపీ మాత్రం ఇంకా తటపటాయిస్తున్నట్లుగా కనబడుతోంది. అంతే, లేటుగా వచ్చినా తాము లేటెస్టా ఉంటామని బీజేపీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వచ్చే నెల చివరి నాటికి నూతన సం వ త్సరం 2025లోని జనవరి మాసంలో నూతన బీజేపీ తెలంగాణ రథసారథి రాబోతున్నారనేది కమలనాథుల భోగట్టా.. రకరకాల సమీకరణాల వడపోతలో. ఇప్పటికే కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు ఆ జిల్లాకు చెందినవారు కాగా,బీజేపీ స్టేట్ చీఫ్ సైతం అక్కడి నుంచే ఉండాలని భావిస్తున్నట్లు టాక్.

దానికి తోడు పలు విషయాల్లో స్టబార్న్ ఉండే మనస్తత్వం కలిగిన ధర్మపురి అర్వింద్ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకోవడంలో డెఫినెట్గా సక్సెస్ అవుతారని భావిస్తున్నట్లు టాక్. సామాజిక సమీకరణాల్లో భాగంగా అర్వింద్..మున్నూరు కాపు సామాజికవర్గం కూడా కలిసొస్తుందని జిల్లాలు, మండలాలు, బూత్ల వారీగా పార్టీ బలోపే తానికి రివ్యూలు నడుస్తున్న సమయంలో సునీల్ బన్సల్తో పాటు బీజేపీ అగ్ర నేతలు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలోని 8 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు టీబీజేపీ స్టేట్ చీఫ్ పోస్టు కోసం తలపడుతున్న సమయంలో..అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగా ధర్మపురి అర్వింద్ను స్టేట్ చీఫ్ చేసే అవకాశాలు ఉండొచ్చు. సామాన్య కార్యకర్తను అధ్యక్షుడిగా చేయడం ద్వారా పార్టీ కేడర్లో మునుపటి జోష్ను నింపే ప్రయత్నాలు ఉండటంతో పాటు సానుకూల సంకేతాలను బలంగా పంపడంలో ప్లాన్ ఉండవచ్చు.

సౌతిండియాకు గేట్ వేగా ఉన్న 'తెలంగాణ'లో కమల వికాసం బలంగా జరగాలంటే కేంద్ర ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయగలిగిన దక్షత ఉన్న నాయకుడు ఉండాలనే భావనలో అర్వింద్తో పాటు ఇతర నేతల అభ్యర్థిత్వాలను సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం. చూడాలి మరి.. చివరికి కమల అధినాయకత్వం చూపు ఎవరి వైపునకు వెళ్లి.. ఎవరిని తెలంగాణ బీజేపీ నూతన రథ 'సారథి'గా నియమిస్తుందో చూడాలి..

చరిత్ర పట్టని పాలకులు

".అన్ని శాస్త్రాలకు ప్రయోగ శాల చరిత్ర." కొటేషన్ బాగుంది.చదువు కోవడానికి కూడా బాగుంది. అయితే నేడు చరిత్ర మనుగడ, ఉనికి కోల్పోతోంది.ఇంటర్లో కాని డిగ్రీలో కాని చరిత్ర పాఠ్యంశమే ఉండటం లేదు. ఇంటర్ లో హెచ్. ఈ. సి పూర్తిగా కనుమరుగయింది. డిగ్రీ లోకూడా బి. ఏ ఊసే లేదు. ఏవో కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉన్నాయి అంతే. ఇంటర్ లో అయితే ఏ ప్రైవేట్ లో కూడా హెచ్. ఈ. సి గ్రూప్ కనపడదు.దానికి తోడు హెచ్. ఈ. సి తీసుకుని ఏమి చేస్తావ్? అని చాలా మంది విద్యార్థులను మభ్య పెడుతున్నారు. కేవలం యం. పి. సి, బై. పి. సి గ్రూప్ లే రాజ్యం ఎలుతున్నాయి. వీటిలో యం. పి. సి గ్రూప్ దే ప్రధమ స్థానం. మిగతా గ్రూప్స్ పనికిరావనే కిందకు వస్తోంది. అలా ఉన్నప్పుడు ఐ. ఏ. యస్ కు ఎనీ డిగ్రీ అని ఎందుకు పెట్టారు. హిస్టరీ చదివిన వాళ్ళు కూడా ఐ. ఏ. యస్ రాస్తున్నారు కదా!. సైన్స్ గ్రూప్ కు ఒక రూల్, ఆర్ట్స్ గ్రూప్ కు ఒక రూలు ఉంది. ఇంటర్, డిగ్రీ లో సైన్స్ చదివిన వాళ్ళు ఆర్ట్స్ లో పి. జీ చేస్తున్నారు. ఆర్ట్స్ వాళ్ళకు ఆ అవకాశం లేదు. ఇది వివక్ష కిందకే వస్తుంది. సైన్స్ లో ప్రాక్టీకల్స్ ఉన్నట్లే చరిత్రలో కూడా ఉండాలి. థియరీ 80 మార్కులకు ఉండి, 20 మార్కులకు ప్రాక్టీకల్స్ కు ఉండాలి. నేడు చాలా మందికి జాతీయ జెండా అంటే తెలీదు, అశోక చక్రవర్తి అంటే తెలీదు. రాజులు పరిపాలన తెలీదు, స్మారక చిహ్నాలు, చారిత్రక కట్టడాలు తెలియవు. వివిధ రంగాలలో ఉన్న వాళ్ళు, రాజకీయ నాయకులు ఇత్యాది విషయాలు ఏవి చాలా మందికి తెలియవు. కనుక ఇవ్వన్ని ప్రాక్టీకల్స్ లో జోప్పించాలి. విద్యార్థికి చరిత్రపై అవగాహనా కల్పించాలి. సైన్స్ చదివే విద్యార్థులు చరిత్ర ఒక సబ్జెక్టు గా ఉండాలి. మరియు ఇంటర్ లో హెచ్. ఈ. సి, డిగ్రీలో హెచ్. ఈ. పి చదివిన వారికి వివిధ దేవాలయాలలో గైడ్, సూపరెండెంట్ గా నియామకాలు జరపాలి.ఇంటర్ లో హెచ్. ఈ. సీ గ్రూప్ చదివిన వారికి పది వేలు జీతం తో, డిగ్రీ ళ్ళ హెచ్. ఈ. పి చదివిన వారికి 15,వేలు జీతం అని చెబితే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ కళాశాలలు, కార్పొరేటు తో సహా అడ్మిషన్స్ పుంజుకుంటాయి. ఫలితంగా పి. జి చరిత్ర చేసిన వారికి ఉపాధి దొరుకుతుంది. అయితే ఇక్కడ చరిత్ర చేసిన వారికే అవకాశాలు ఇవ్వాలి. చరిత్రను వివిధ కళాశాలల్లో తెలుగు, ఆంగ్లం, గణితం, కామర్స్ ఇలా పి. జి చేసిన వారిని నియమించి ',మమ 'అని నిపిస్తున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం. చరిత్రను భ్రష్ట పట్టిస్తున్నారు. కనుక చరిత్ర చదివిన వాళ్లకే అవకాశాలు అని ప్రకటన చేయాలి. పరిపాలన లో సంస్కరణలు, విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి. విద్యా శాఖ, మానవ వనరుల మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఈ విషయం పరిగణలోకి తీసుకోవాలి. అన్ని ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలల్లో తప్పకుండా హెచ్. ఈ. సి గ్రూప్ ను ప్రవేశ పెట్టాలి. లేకపోతే గుర్తింపు రద్దు చేస్తామనే చర్యలు తీసుకోవాలి. హిస్టరీ చదివిన వాళ్ళకు మంచి భవిష్యత్ అనే భరోసా కల్పించాలి. కేవలం. యం. పి. సి, బై.పి. సి గ్రూపులతో పాటు హెచ్. ఈ. సి ఖచ్చితంగా ఉండాలి. కనీసం తరగతిలో పది మంది విద్యార్థులు అయినా ఉండాలి. చరిత్ర విద్యార్థులకు చక్కటి భవిష్యత్ అని ప్రచారం చేయాలి, ప్రకటనలు రావాలి.

హెచ్. ఈ. సి అంటే పెదవి విరిచే సంప్రదాయం పోవాలి. ఇంటర్ తోనే 10,000 వేలు జీతం అంటే చరిత్రకు విశేషమైన ప్రాధాన్యత పెరుగుతుంది. వాళ్ళకు శిక్షణ కూడా ఇచ్చి 'గైడ్ 'గా అవకాశం కల్పించాలి. అప్పుడే హెచ్. ఈ. సి గ్రూప్ ఉనికి సజీవమవుతుంది. చరిత్రకు పూర్వవైభవం వస్తుంది. అడ్మిషన్స్ పెరుగుతాయి. ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఓపెన్ ఇంటర్ లో చరిత్ర తీసివేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చరిత్ర చదివిన వారే అర్హులు అనే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటే చరిత్ర నిలబడుతుంది. ఇక్కడ ఏ గ్రూపును తక్కువ చేయడం లేదు. ఏ గ్రూప్ కు ఉన్న ప్రాధాన్యత ఆ గ్రూప్ కు ఉంటుంది. అయితే చరిత్ర చదివిన వారికి ఇంటర్ తోనే ఉద్యోగ అవకాశం అంటే ఇక చరిత్ర కు ఎటువంటి డిమాండ్ ఉంటుందో చెప్పనక్కర లేదు. ఈ రోజుల్లో ఇంజనీర్, డాక్టర్స్ కే విలువ ఇస్తున్నారు. మంచిదే కానిఎవరి ఇష్టాలు వారివి. ప్రధాన గ్రూప్ లు అయిన యం. పి. సి., బై. పీ. సి,. సి.ఈ. సి, యం. ఈ. సి గ్రూప్ లతో పాటు హెచ్. ఈ. సి కూడా ఉండాలి. ఒక వేళ గ్రూప్ మార్చుకోవాలి అనే వెసులు బాటు కూడా కల్పించాలి..

చరి త్రను పాలకులు పూర్తిగా విస్మరించారు. ఎవరికీ చరిత్ర పట్టడం లేదు. ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయం పై అసెంబ్లీ సమావేశాలలో ప్రస్థావించక పోవడం బాధాకరం. పరిపాలనలో కొత్త పుంతలు తొక్కిస్తాం అనే కూటమి ప్రభుత్వం చరిత్ర సబ్జెక్టు పై ఓ కీలక ప్రకటన చేయాలి. వివిధ ప్రసార, ప్రచార మా ధ్యమాలలో చరిత్రను గూర్చి అవగాహన కల్పించాలి.అప్పుడే చరిత్ర నిలబడుతుంది. లేకపోతే అదఃపాతాళమే. కనుక మేధావులు ప్రభుత్వానికి తగిన సలహాలు ఇవ్వాలి. వారి సలహాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని మళ్ళీ చరిత్రకు ఉచ్చ స్థితి తీసుకు రావాలి. కనుక చరిత్ర అన్ని కళాశాలల లోను ఉంటుందని ఆశిద్దాం.....

కనుమ ఎల్లారెడ్డి, 93915 23027

అధునిక భారత మహిళ చీర కట్టును మరుస్తోందా !

అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది. నేడు మార్కెట్లో రెండు, మూడు వందల రూపాయల విలువ చేసే కాటన్ చీరల నుంచి మొదలుకొని, లక్షల విలువ కలిగిన పట్టు చీరల వరకు పలు రకాలైన, ఆకర్షణీయ డిజైన్లతో చీరలు మహిళల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారతీయ వివాహ, ఇతర శుభకార్యాల్లో మహిళలు, బాలికలు అందమైన, ఆకర్షణీయమైన చీరలను ధరించి ఆ శుభ వేడుకలకు ఆనంద రంగులను అద్దడం చూస్తున్నాం. ఇద్దరు మహిళలు కలిస్తే తప్పనిసరిగా చీరల ప్రస్తావనలు రాక మానవనేది కఠిన వాస్తవం. ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 – 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేసే పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600-1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచ

హైదరాబాద్‌లో పేఇన్‌స్టాకార్డ్ కొత్త కార్యాలయం

హైదరాబాద్ ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేఇన్‌స్టాకార్డ్ ఈరోజు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో తన కొత్త, అత్యాధునిక కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి బ్రాండిక్స్ ఇండియా అపె రల్ సిటీ (ఇండియా పార్ట్‌నర్, పేఇన్‌స్టాకార్డ్ చైర్మన్, ఇన్వస్టర్ పచ్చిపాల దొరస్వామి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బోర్డ్ మెంబర్ ఇన్వెస్టర్ (శ్రీమతి సంధ్యా రాణి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చర్య సంస్థ వేగవంతమైన వృద్ధిని, తన వినియోగదారులకు వినూత్న చెల్లింపు పరిష్కారాలను అందించ డానికి నిబద్ధతను సూచిస్తుంది.కేవలం ఆరు నెలల్లో పేఇన్‌స్టాకార్డ్ 100,000ం వినియోగదారులను చేరుకోవడం, 1 బిలియన్ం కంటే ఎక్కువ స్థూల లావాదేవీల పరిమాణాన్ని ప్రాసెస్ చేయడంతో సహా ముఖ్యమైన మైలురాళ్లను సాధించింది. సంస్థ అనుసరించే కస్టమర్-కేంద్రిత విధానం మరియు తక్కువ కన్వీనియెన్స్ రుసుములు వంటివి దీన్ని వివిధ సేవలు, అద్దె, విద్య వంటి వివిధ రంగాలలో డిజిటల్ చెల్లింపుల కోసం దీన్ని ప్రాధాన్య ఎంపికగా ఉంచాయి. ఇటీవల పేఇన్ స్టాకార్డ్ మొబైల్ వినియోగదారులకు మరింత విలువను జోడించడానికి ప్లేస్టోర్, ఐఒఎస్ స్టోర్‌లో తన సర్వీస్ ఆఫర్లను ప్రారంభించింది."పేఇన్‌స్టాకార్డ్ వేగవంతమైన వృద్ధి, విజయాల గురించి మేం చాలా గర్వపడుతున్నాం" అని పేఇన్‌స్టాకార్డ్ వ్యవస్థాపకులు, సీఈఓ సాయికృష్ణ అన్నారు. "వినూత్నత, కస్టమర్ సంతృప్తి పట్ల మా నిబద్ధత అసాధారణమైన చెల్లింపు పరిష్కారాలు, అనుభవాలను అందించడంలో మాకు సహాయపడింది" అని ఆయన అన్నారు.

లైఫ్ స్పెల్ బీ సీజన్ 14లో ఛాయా ఎంవికి
'స్పెల్ మాస్టర్ ఆఫ్ ఇండియా' టైటిల్

భారతదేశం యొక్క అత్యంత ప్రతిష్టాత్మకమైన స్పెల్లింగ్ పోటీ, ఎస్‌బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 14 కోల్‌కతాలో ఉత్కంఠభరితమైన గ్రాండ్ ఫినాలేతో మిర్చి కార్యక్రమం, ముగిసింది. ఎస్‌బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 14 తన ఛాంపియన్‌గా కుమారి ఛాయా ఎం వి కిరీటాన్ని ఎంపిక చేసింది. ప్రెసిడెన్సీ స్కూల్, ఆర్ టి నగర్, బెంగుళూరు లో 8తరగతి చదువుతున్న 13 సంవత్సరాల వయస్సు గల ఛాయా ఎం వి 'స్పెల్ మాస్టర్ ఆఫ్ ఇండియా' జాతీయ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఉత్సాహం మరియు ఉద్వేగంతో నిండిన వాతావరణం మధ్య జాతీయ ఛాంపియన్‌ను ప్రకటించడంతో పాటుగా సన్మానించడంతో ఈ కార్యక్రమం ముగిసింది పోటీ అంతటా అత్యుత్తమ ప్రదర్శన, అసాధారణమైన నైపుణ్యం, అంకితభావం మరియు భాషపై లోతైన అభిరుచిని ఆమె విజయం ప్రతిబింబించింది. ఈ పోటీలో రన్నరప్‌గా జైపూర్‌లోని కేంబ్రిడ్జ్ కోర్ట్ హైస్కూల్‌కు చెందిన 13 ఏళ్ల వయస్సు కలిగిన మేధాన్ష్ వడ్డాడి నిలిచాడు. హైదరాబాద్‌లోని కెన్నెడీ హై గ్లోబల్ స్కూల్‌లో 14 ఏళ్ల వయసు విద్యార్థి యశ్విన్ పచౌరీ కూడా లైఫ్ స్పెల్ బీ గ్రాండ్ ఫైనల్లో ప్రశంసనీయమైన నైపుణ్యాలను ప్రదర్శించాడు. సంక్లిష్టమైన పదాలను నావిగేట్ చేయడంలో వారి ఖచ్చితత్వం మరియు విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ ఈ యువ మనస్సులు అర్హులైన విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంను భారతీయ నటి, ఫ్యాషన్ డిజైనర్ టెలివిజన్ ప్రెజెంటర్, శ్రీమతి మందిరా బేడీ, ఎస్‌బిఐలైఫ్ స్పెల్ బీ సీజన్ 14 యొక్క గ్రాండ్ ఫినాలేను ఉత్సాహంగా నిర్వహించి విజేతలను వెల్లడించారు. ఎస్‌బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 14 యొక్క నేషనల్ ఛాంపియన్‌కు రూ. 1,00,000/- బహుమతి లభించింది, దానితో పాటు వారి తల్లిదండ్రులతో కలిసి డిస్నీల్యాండ్, హాంకాంగ్‌కు అన్ని ఖర్చులతో కూడిన యాత్రను సైతం అందించారు.

గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుచేసిన సియారా

హైదరాబాద్ : అమెరికాకు చెందిన కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ (సీఎక్స్) ఎష్యూరెన్స్ రంగంలో అంతర్జాతీయంగా అగ్రస్థానంలో ఉన్న సియారా.. తన కొత్త గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ (జీఐసీ)ని హైదరాబాద్‌లో తెరుస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశపు విస్తారమైన టాలెంట్ పూల్ ను ఉపయోగించుకోవడానికి, తన పరిశోధన, అభివృద్ధి సామర్థ్యాలను పెంచడానికి సియారా నిబద్ధతను చాటుతుంది. ఈ కొత్త కార్యాలయం 200కి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుంది. సియారా అత్యాధునిక పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడానికి అంకితమైన శక్తివంతమైన, డైనమిక్ బృందాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సదుపాయం సృజనాత్మకతకు కీలకమైన కేంద్రంగా పనిచేస్తుంది, ఉత్పత్తి అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. సీఎక్స్ సిఎక్స్ ఎష్యూరెన్స్ పరిశ్రమలో సియారా స్థానాన్ని ఇది బలోపేతం చేస్తుంది. ఈ సరికొత్త కేంద్రం ప్రారంభంపై సియారా సీఈఓ రిషి రాణా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో మా కార్యాలయాన్ని ప్రారంభించడం సియారా అభివృద్ధి వ్యూహంలో ఒక పెద్ద ముందడుగు. భారతదేశం టెక్నాలజీ మేధావులకు నిలయం. ఈ టాలెంట్ పూల్ ను అందిపుచ్చుకోవడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. హైదరాబాద్‌లో మా పెట్టుబడి కస్టమర్ ఎక్స్ పీరియన్స్ ఎష్యూరెన్స్‌లో సృజనాత్మకత, శ్రేష్ఠతకు మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. సీఎక్స్ ఎష్యూరెన్స్‌లో సాధ్యమయ్యే దాని సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడంలో మాకు సహాయపడే శక్తివంతమైన, డైనమిక్ టీమ్ ను నిర్మించడానికి మేము ఎదురు చూస్తున్నాము" అని చెప్పారు.సియారా జనరల్ మేనేజర్, ఇంజినీరింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ యోగేష్ మోరే మాట్లాడుతూ, "మా పరిష్కారాలను ఆధునీకరించడం, నవీకరించడం కొనసాగించడానికి సియారా ప్రయాణంలో ఇది చాలా ముఖ్యమైన దశ.

సీఆర్ఐ పంప్స్‌కు భారీ ఆర్డర్

సుస్థిరత మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలపై ఉన్న నిబద్ధతలో కీలక మైలురాయిని సాధించామని సీఆర్ఐ పంప్స్ సగర్వంగా ప్రకటించింది. మగేల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద ? 754 కోట్ల విలువైన 25,000 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు ముంబయికి చెందిన మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో సీఆర్ఐ పంప్స్ అధికారికంగా ఎంప్యానెల్ అయింది. ఈ ఎంప్యానెల్‌మెంట్‌తో పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు ప్రోత్సహించడం, మహారాష్ట్ర వ్యవసాయ భూభాగాన్ని శక్తివంతం చేయడం, పచ్చదనంతో కూడిన స్థిరమైన భవిష్యత్తుకు దోహదం చేయడంలో కీలక పాత్ర పోషించడానికి సీఆర్ఐ పంప్స్ సిద్ధంగా ఉంది. ఈ కీలక మైలురాయిని చేరుకున్న సందర్భంగా సీఆర్ఐ గ్రూప్ ఛైర్మన్ జి. సౌందరరాజన్ మాట్లాడుతూ, "సోలార్ పంపింగ్స్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ మమ్మల్ని ఎంచుకున్నందుకు మేము గర్వపడుతున్నాం. విశ్వసనీయమైన, సమర్థవంతమైన ఇంధన మరియు సుస్థిర పంపింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సీఆర్ఐ అచంచలమైన నిబద్ధతను ఈ భారీ ఆర్డరు స్పష్టం చేస్తుంది. పనులు చేయడంలో మా బలమైన సామర్థ్యం, పరిశ్రమకు సంబంధించిన లోతైన నైపుణ్యం, వివిధ ప్రాంతాల్లో ఉన్న విస్తృతమైన నెట్‌వర్క్ ద్వారా , సీఆర్ఐ పంపులు వీటిని నిరంతరాయంగా పంపిణీ చేసి ఇన్‌స్టాలేషన్స్ సకాలంలో జరిగేలా నిర్ధారిస్తాం. ప్రపంచవ్యాప్తంగా రెన్యూ వబుల్ ఎనర్జీకి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని రాబోయే తరాలకు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం సోలార్ పంపులు అందించేందుకు సీఆర్ఐ పంప్స్ కట్టుబడి ఉంది" అని అన్నారు. 170,000 లకు పైగా సోలార్ పంపింగ్ సిస్టమ్స్, లాట్ ఆధారిత స్మార్ట్ పంపులు విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసిన సీఆర్ఐ పంప్స్ సుస్థిర ఆవిష్కరణలలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పడం కొనసాగిస్తూనే ఉంది. ఇది తన ఆధునిక పంపింగ్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా సుమారు 5,200 మిలియన్ యూనిట్ల కిలోవాట్స్ ఇంధన పొదుపు, 4.13 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాల తగ్గింపు సహా అనేక గణనీయమైన విజయాలను సీఆర్ఐ పంప్స్ అందుకుంది. ఇవన్నీ ఇంధన ఆదా, పర్యావరణ సుస్థిరతకు అందిస్తున్న తోడ్పాటును నొక్కి చెప్తున్నాయి.

భారత్‌లో కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సు ప్రారంభం

విద్య, పరిశోధన, మూల్యాంకనం, విద్యా సంబంధిత ప్రచురణలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. విద్యలో విజయం, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సును ప్రారంభించామని సంస్థ ప్రకటించింది. అభ్యాసకులు %ూజువీ% విభాగాలలో అభివృద్ధి చెందేందుకు మరియు భారతీయ పోటీ పరీక్షలలో రాణించడంలో సహాయపడటమే ఈ కార్యక్రమం లక్ష్యం. పోటీ పరీక్షల సన్నద్ధత కోసం డిమాండ్ పెరుగుతూనే ఉండడంతో, ఈ కోర్సు విద్యార్థులకు విస్తృతమైన విద్యా అవకాశాలను అందుకునేలా చేయడంలో శక్తినిస్తుంది. కేంబ్రిడ్జ్ అర్హతలు విభిన్నమైన మరియు అనుకూలమైన కెరీర్ అవకాశాలను అందిస్తూనే విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చెందేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యాసకులను సిద్ధం చేస్తే, సన్నద్ధం చేస్తాయి. క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలు, స్వతంత్ర పరిశోధన సామర్థ్యాలు, లోతైన విషయ పరిజ్ఞానంతో అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసే కేంబ్రిడ్జ్ అర్హతలను ప్రపంచంలోని అత్యుత్తమ ఉన్నత విద్యా సంస్థలు గుర్తించాయి. దక్షిణాసియాలోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ శర్మ మాట్లాడుతూ, "భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా స్టెమ్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌తో, కేంబ్రిడ్జ్ కనెక్షన్ బ్రిడ్జ్ కోర్సు అభ్యాసకులను ఈ రంగంలో కెరీర్‌లో రాణించేందుకు, పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుంది. ఇదిబిఐఎస్ఈ మరియు జాతీయ పాఠ్యాంశాల మధ్య వారధిగా పని చేస్తుంది. అయితే పోటీ పరీక్షలకు అవసరమైన కోర్ భావనలను బలోపేతం చేస్తుంది. అభ్యాసకులను అకడమిక్ మూల్యాంకనాలు, పోటీ పరీక్షలకు సిద్ధం చేసే పునాదితో వారిని సన్నద్ధం చేయడమే లక్ష్యం" అని వివరించారు.

అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం

- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టులు
- మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

అమరావతి: అమరావతిలో 2 వేల 733 కోట్ల పనులకు సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారంపై నిర్ణయం తీసుకుంది. అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణ చేసింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచడంపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదించింది. ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన 1,82,162 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా 5 సంస్థలు క్లీన్ ఎనర్జీలో 83 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

కేబినెట్ సమావేశం - కీలక నిర్ణయాలివే...

కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి కొలుసు పార్థ సారథి మాట్లాడారు. గతంలో ఆగిపోయిన పనులను పునరు ద్ధరించాలని నిర్ణయించామని అన్నారు. రూ.2,723 కోట్లతో రెండు ఇంజినీరింగ్ పనులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సూచనల మేరకు గత టెండర్లు రద్దు చేశామని, కొత్తగా టెండర్లు పిలవాలన్న సూచనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులకు ముందుకు రాని పరిస్థితి ఉండేదని, పెట్టుబడులు పెట్టిన సంస్థలు సగంలో ఆపేసి వెళ్లిపోయానని ఆరోపించారు. గతంలో ఏపీలో పెట్టుబడులకు అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు రాలేదని అన్నారు. ప్రస్తుతం కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపామని, పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించిదన్నారు. సంద్యాల, వైఎస్ఆర్ జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కర్నూలు జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో టాటా సంస్థ 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు ఆమోదించిందని అన్నారు. సౌరవిద్యుత్ ప్లాంటు ద్వారా రాష్ట్రానికి రూ.2 వేల కోట్ల పెట్టుబడులు, 1380 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని పేర్కొన్నారు. రిలయన్స్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో బెటాలియన్ స్థాపనకు హోంశాఖకు 40 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గుంటూరు జిల్లాలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి, క్వార్టర్ల కోసం భూమిని కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రికి ఆరెకరాలు, వైఎస్ఆర్ జిల్లాలో టీడీపీ ఆఫీస్‌కు రెండెకరాలు లీజు విధానంలో ఇవ్వడానికి నిర్ణయించామని అన్నారు.

దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్

- భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. బీఎస్ఈ, సెన్సెక్స్ 1436 పాయింట్లు లాభాలతో ముగిసింది. నిఫ్టీ 24,188 వద్ద క్లోజ్ అయింది. ముఖ్యంగా ఫైనాన్షియల్, ఆటో, ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. బుల్ రన్ వల్ల మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒకే రోజు రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.450 లక్షల కోట్లకు చేరుకుంది. మరోవైపు, డాలరుతో రూపాయి మారకం విలువ మాత్రం మరో 10 పైసలు క్షీణించి 85.74కి చేరింది.

లాభాల్లో ముగిసిన స్టాక్స్ : (సెన్సెక్స్ 30 సూచీ) బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్

నష్టాల్లో ముగిసిన స్టాక్స్ : (సెన్సెక్స్ 30 సూచీ) సన్ ఫార్మా (ఈ సూచీలో సన్ ఫార్మా తప్ప, అన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిశాయి)

ముడిచమురు ధరలు : అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర రూ.75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బుల్ జోరుకు కారణాలివే! : 2024 డిసెంబర్లో అటమొబైల్ టోకు(హోల్సేల్) విక్రయాలు మదుపర్లకు ఉత్సాహాన్ని కలిగించాయి. సాధారణంగా డిసెంబర్ నెలలో ఆటో సేల్స్ నెమ్మదిస్తుంటాయి. కానీ దానికి భిన్నంగా అంచనాలు మించి విక్రయాలు నమోదయ్యాయి. ఇది మార్కెట్లో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఐషర్ మోటార్స్ 25శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది. మారుతీ సుజుకీ 30శాతం గ్రోత్ను కనబరిచింది.గత నెల త్రైమాసికంతో పాటు 2025లోనూ ఐటీ కంపెనీలు మెరుగైన రెవెన్యూ వృద్ధిని కనబరిచే అవకాశం ఉందన్న సీఎల్ఎస్ఏ, సిటీ బ్రోకరేజీ సంస్థల అంచనాలు- ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. దీంతో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా షేర్లు గురువారం లాభాలు సాధించాయి. ఇక, డిసెంబర్ నెలకు సంబంధించి వెలువడిన జీఎస్టీ లెక్కలు సైతం ఇన్వెస్టర్లను మెప్పించాయి. గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే 7 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్లుగా జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ మెరుగవుతోందన్న సంకేతాలు వచ్చాయి. మరోవైపు- ఆటో, ఫైనాన్షియల్ వంటి రంగాలకు సుంచి వస్తున్న గణాంకాలు మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాల నమోదు కావొచ్చన్న అంచనాలకు కారణమైంది. అటోమొబైల్ రంగానికి తోడు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ బలంగా పుంజుకోవడం వల్ల గురువారం మార్కెట్ సూచీలు రాణించాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడటం వల్ల సూచీలకు కలిసొచ్చింది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ అకాడమీ ప్రారంభం



హైదరాబాద్ : డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అందుబాటులో ఉన్న సమగ్ర ఆర్థిక అక్షరాస్యతకార్యక్రమం అయిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ అకాడమీనిప్రారంభించినట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది ఈ అకాడమీ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించాలనే బ్యాంక్ యొక్క లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది, వ్యక్తులు తమ ఆర్థిక విషయాలను మెరుగ్గా నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఈ కార్యక్రమాలలో పాల్గొనేవారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ అకాడమీ కోర్సులను డెస్క్‌టాప్ లేదా మొబైల్ బ్రౌజర్‌లో సులభంగా యాక్సెస్ చేయవచ్చు. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ కస్టమర్ల కోసం, ఇది మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో కూడా అందుబాటులో ఉంటుంది. ఐడిఎఫ్‌సి ఫస్ట్ అకాడమీ శీఘ్ర మరియు ప్రభావవంతమైన అభ్యాసం కోసం సులభమైన, నిపుణుల రూపకల్పన చేసిన కంటెంట్‌తో సులభంగా అర్థం చేసుకోగలిగే చిన్న -పరిమాణ మాడ్యూల్స్‌లో సంక్లిష్టమైన ఆర్థిక విషయాలను సరళీకృతం చేసింది. ఇది విభిన్న అభ్యాస శైలుల కోసం బ్లాగులు, వీడియోలు మరియు ఇంటరాక్టివ్ క్విజ్‌లను కలిగి ఉంది. ఇది ఆచరణాత్మక అవగాహనను మెరుగుపరచడానికి వాస్తవ-ప్రపంచ దృశ్య-ఆధారిత కార్యకలాపాలను కూడా కలిగి ఉంటుంది. చివరగా, పాల్గొనేవారి అభ్యాసాన్ని గుర్తించడానికి ఇది సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను కలిగి ఉంది. ప్రోగ్రామ్‌లో మూడు స్థాయిలు ఉన్నాయి: ఫౌండేషన్, ఇంటర్మీడియట్ మరియు అడ్వాన్స్‌డ్. 35 కోర్సులతో 255 అంశాలను కవర్ చేస్తుంది, ఐడిఎఫ్‌సి ఫస్ట్ అకాడమీ ఆర్థిక విషయాలపై లోతైన అవగాహనను అందించడానికి రూపొందించబడింది. ప్రతి అంశం పూర్తి చేయడానికి కేవలం 3-5 నిమిషాలు పడుతుంది, పూర్తి ప్రోగ్రామ్ మొత్తం 36 గంటల అభ్యాసంతో పూర్తవుతుంది.

ఆమరణ దీక్షతో కొత్త పంథాలో బీసీ ఉద్యమం

- గాంధేయ మార్గంలో ఇప్పటికే 12 రోజులపాటు దీక్ష నిర్వహించిన సిద్దేశ్వర్ పటేల్
- సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ తోపాటు కమ్యూనిస్టు నేతలు హాజరు
- పార్టీలకతీతంగా నేతల సంఘీభావం
- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ సత్యాగ్రహ ఆమరణ దీక్షకు వ్యూహం
- దేశవ్యాప్తకుల జన గణనకై ఢిల్లీలో బీసీ ఆజాది ఆమరణ దీక్ష
- బీసీ ఉద్యమ సోదరులారా కదలిరండి
- ఆమరణ దీక్షకు సిద్ధమైన బత్తుల సిద్దేశ్వర పటేల్ పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమానికి సిద్ధమయ్యారు బీసీ ఉద్యమ పోరాట యోధుడు బత్తుల సిద్దేశ్వర్ పటేల్. ఆమరణ దీక్షతో దేశవ్యాప్త సృష్టిని సాధించాలని సదుద్దేశంతో త్వరలోనే దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సత్యా గ్రహ ఆమరణ దీక్ష చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే 12 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికార వాటాకై బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తరపున మంత్రులను సైతం రప్పించారు. అధ్యక్ష సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపునరాజ్యసభ మాజీ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతరావు తో పాటు రాజకీయాలకతీతంగా ఇతర పార్టీ నేతలు సైతం హాజరై సంఘీభావం తెలిపి దీక్ష విరమించాలని కోరారు. బీసీ ఇంటలెక్షన్ ఫోరం విజ్ఞప్తి మేరకు 12 రోజులపాటు దీక్ష నిర్వహించి విరమించారు బత్తుల సిద్దేశ్వర పటేల్. ఇదిలా ఉండగా గతంలో కుల గణన కు వ్యతిరేకంగా ఉన్న ఆర్ఎస్ఎస్ కూడా నేడు సరేనన్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం మౌనంగానే ఉంటుంది. కుల గణనకై రాహుల్ గాంధీ చాలా కాలంగానే పట్టుబడుతున్నాడు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. చివరికి ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పక్షాలు కూడా కుల జనగణన చేయాలని అంటున్నాయి. నరేంద్ర మోడీజీ మాత్రం మౌనంగా వుంటున్నాడు. ఈ మౌనం వెనుక వ్యూహం ఏమిటనేది సీరియస్ గా ఆలోచించాలి. దేశంలోని బీసీలను ఏమరపాటుకు గురి చేయడం కోసం ఆర్ఎస్ఎస్ వ్యూహాత్మక ప్రకటన చేసిందా? అనేది కూడా ఆలోచించాలి. మాట వరుసకు మోడీ కుల గణన చేసే ఉద్దేశంతో మౌనంగా వున్నాడనుకుందాం. చేస్తే మంచిదే. మరి చేయకుంటే మనకు మనం ద్రోహం చేసుకున్న వారమే అవుతాం.

మీడియాలో 2025 జనవరి నుండి జన గణన ప్రక్రియ ప్రారంభమవుతుందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుత సందిగ్ధ పరిస్థితిలో బీసీ ఉద్యమ శక్తులు తమ కర్తవ్యాన్ని నిర్వచించుకోవాల్సిన సందర్భం ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు మన బీసీ ఉద్యమం హైదరాబాద్ కేంద్రంగానే జరిగింది. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనే అంశం మీద ఆమరణ దీక్ష జరిపినం. వారిచ్చిన హామీనే కనుక రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామంటుంది. మన రాష్ట్రం వరకు సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియలో జరుగుతున్న కుట్రలను కూడా నిరంతరం ఎండగడుతుండడం మరియు హై కోర్టు ఆదేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక డెడికేషన్ కమిషన్ వేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. జీవో 29 ఇష్యూ హైకోర్టులో ఉంది. ఈడబ్లుఎస్ సమస్య పై సీరియస్ గానే పోరాటం చేయాల్సి ఉంది. ఈలోగా పులి మీద పుట్ర లెక్క మరో సమస్య వచ్చి పడింది. జనవరి 25 నుండి దేశవ్యాప్త జన గణ మన ప్రారం భమవుతుందని

సూర్య
విజయవాడ
శుక్రవారం
3 జనవరి 2025

ట్రంప్ హోటల్ ముందు పేలుడు

ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు కి గాయాలు

'ఇది కచ్చితంగా ఉగ్రవాద చర్యే' నంటున్న అధికారు లు

వాషింగ్టన్ : అమెరికాలోని లాస్ వెగాస్‌లో ఓ ప్రమాదం జరిగింది. ఆ దేశానికి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ వెలుపల టెస్లా కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. అయితే కారులో ఉన్న పేలుడు పదార్థాల కారణంగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు.

మరోవైపు తాజాగా న్యూ ఆర్లీన్స్‌లో జరిగిన ఘటనకు ఈ ప్రమాదానికి మధ్య సంబంధం ఉందంటూ టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అనుమానం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఉగ్రవాద చర్యగా కనిపిస్తోంది. ఈ ప్రమాదాలకు కారణమైన రెండు కార్లను దుండగులు టూర్ రెంటల్ అనే వెబ్‌సైట్ నుంచి అద్దెకు తీసుకున్నారు. బహుశా ఈ రెండు ఘటనలకు సంబంధం ఉండవచ్చు" అని ఎక్స్ వేదికగా మస్క్ పేర్కొన్నారు.

లాస్ వెగాస్‌లో జరిగిన ప్రమాదం పేలుడు పదార్థాల కారణంగా సంభవించిందని, అయితే టెస్లా వాహనం వల్ల కాదంటూ మస్క్ క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా దీనిపై టెస్లా సీనియర్ బృందం పరిశీలిస్తుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ రెండు ఘటనలకు ఏదైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తోందంటూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

మరోవైపు న్యూ ఆర్లీన్స్ ఘటనపై అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. "మన దేశంలో వలసల కారణంగా వస్తున్న నేరస్థుల సంఖ్య అధికంగా ఉందని మేము ముందు నుంచే హెచ్చరించాం. నా మాటలను డెమోక్రాట్లు, మీడియా అప్పట్లో ఖండించాయి. నేను చెప్పింది నిజమేనని ఇప్పుడు జరిగిన ఘటన చెబుతోంది. గతంలో కంటే అమెరికాలో ఇప్పుడు క్రైమ్ రేట్ పెరిగిపోయింది. ప్రమాదంలో మృతి చెందినవారికి నేను సంతాపం తెలియచేస్తున్నాను. గాయాలపాలైనవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా" అని ట్రంప్ పేర్కొన్నారు.

మోడీ పై రైతుల ఆగ్రహం

■ పంజాబీ గాయకు డు దిల్జిత్ - మోడీ సమావేశం పై రైతుల ఆగ్రహం ■ సింగర్ నిబద్ధతను నిలదీసిన రైతన్న లు
■ మా ఆందోళనలకు మద్దతుగా నిలవ వా? ■ సంఘీభావంగా తమ నిరసనలకు వచ్చేవారంటూ మండిపాటు
■ మా డిమాండ్లు నెరవేరే వర కు ఈ పోరాటం సాగుతుంది

న్యూఢిల్లీ: నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్ . ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని మర్యాదపూర్వకంగా కలిసిన సంగతి తెలిసిందే. పంజాబ్ సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న రైతన్నలు ఈ భేటీపై అనుమానాలు వ్యక్తంచేశారు. సింగర్ నిబద్ధతను ప్రశ్నించారు.గతంలో రైతు ఉద్యమానికి మద్దతుగా దొసాంజ్ తన గళాన్ని వినిపించారు. దీనిని ఉద్దేశించి పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద ప్రస్తుతం నిరసన తెలుపుతోన్న రైతు నేత ఒకరు మాట్లాడుతూ.."దిల్జిత్ నిజంగా రైతుల గురించి ఆలోచిస్తుంటే.. దల్లేవాల్‌జీకి సంఘీభావంగా ఇక్కడకు వచ్చి ఉండేవారు. మా ఆందోళనలు వినేవారు. గతంలో ఆయన చేసిన ప్రకటనకే కట్టుబడి ఉండేవారు. దానికి బదులుగా ప్రధాని మోదీని కలవడం అనుమానాలకు తావిస్తోంది. మా డిమాండ్లు నెరవేరేవరకు ఈ పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి మరో రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టారు . ఖనౌరీ వద్ద వేలాదిమంది రైతులు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. 38 రోజులుగా ఈ దీక్ష కొనసాగుతోంది. కాగా.. దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తుండటంతో వైద్యసహాయం అందించాలని పంజాబ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇచ్చేందుకు వీలుచిక్కడం లేదని పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం విషయం తెలిసిందే. ఈ అంశంపై కోర్టులో విచారణ జరుగుతోంది.ఈ సమయంలో మోదీ-దిల్జిత్ భేటీకి సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఈ సందర్భంగా గాయకుడిపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. అతడు ప్రజల హృదయాలు గెలిచాడని, దిల్జిత్ అనే పేరును సార్థకం చేసుకున్నాడని ప్రశంసించారు. మరోపక్క.. ప్రధాని నుంచి తాను ఎంతగానో స్ఫూర్తి పొందానని గాయకుడు కొనియాడాడు. "2025 గొప్పగా ప్రారంభమైంది. ప్రధానితో భేటీని ఎప్పటికీ మర్చిపోలేను" అని సామాజిక మాధ్యమాల్లో రాసుకొచ్చాడు.

రైతులకు ఏమైనా అయితే.. బాధ్యత బిజేపీదే

■ పంజాబ్ సరిహద్దుల్లో ఆగని రైతుల నిరసనలు ■ మద్దతుగా నిలుస్తామన్న ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

దిల్లీ: పంజాబ్ సరిహద్దులో నిరసన తెలుపుతోన్న రైతులకు ఏదైనా జరిగితే అందుకు భాజపాదే బాధ్యత అని ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్అ న్నారు. రద్దుచేసిన మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిలో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ విషయమై అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్త పాలసీకాపీలు పంపారని పేర్కొన్నారు. 'నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్' ముసాయిదా పాలసీని కేంద్రం ప్రకటించింది. దీనిని ఉద్దేశించే కేజ్రీవాల్ మాట్లాడారు.గతంలో కేంద్రం తీసుకువచ్చిన సాగు చట్టాలను రైతులు వ్యతిరేకించడంతో వాటిని రద్దుచేసిన సంగతి తెలిసిందే. అప్పుడు ఏడాది పాటు దేశ రాజధాని సరిహద్దుల్లో రైతులు నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరశన దీక్ష చేపట్టారు.
ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. వైద్యసహాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయతను వ్యక్తంచేసింది. ఈ అంశంపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. నిరసన చేస్తోన్న రైతులతో చర్చలు ఎప్పుడు జరుపుతారంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మీడియా ప్రశ్నించగా.. సుప్రీంకోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు.

త్వరలో అంతరిక్షం నుంచి మొబైల్ కాల్స్

■ అమెరికా ఉపగ్రహాన్ని ప్రయోగం షురూ ■ చరిత్ర సృష్టించ నున్న ఇస్రో ■ టెక్సాస్ ఆధారిత కంపెనీ ఏఎస్టీ స్పేస్‌మొబైల్ ప్రధాన పాత్ర ■ పర్వతాలు, అడవులు, సముద్రం మధ్యలో ఎక్కడైనా మొబైల్ నెట్‌వర్క్

న్యూఢిల్లీ : భారతదేశం అంతరిక్ష సాంకేతికత ప్రపంచం మొత్తం గుర్తిస్తోంది ఈ రంగంలో ఇప్పుడు భారతదేశం మరింత ముందుకు వెళుతోంది. 2025 ఇస్రోకి చాలా ప్రత్యేకమైనది. రాబోయే ఆరు నెలల్లో ఇస్రో ఒకదాని తర్వాత ఒకటి పెద్ద మిషన్లను ప్రారంభించబోతోంది. వీటిలో గగన్‌యాన్ మిషన్, భారత్-అమెరికా సంయుక్తంగా అత్యంత ఖరీదైన ఉపగ్రహం నిసార్ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. అయితే కథ ఇక్కడితో ముగియలేదు. త్వరలో మీ ఫోన్ నుండి నేరుగా స్పేస్ కాల్స్ చేయడం సాధ్యమవుతుంది. భారతదేశం ఫిబ్రవరి లేదా మార్చిలో అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించబోతోంది. ఇది అంతరిక్షం నుండి నేరుగా మొబైల్ ఫోన్‌లకు కాల్ చేయడానికి అనుమతిస్తుంది. ఈ కొత్త, ఆధునిక సాంకేతికత ఉపగ్రహ ఆధారిత టెలిఫోనీని మరింత ముందుకు తీసుకువెళుతుంది. ఇంతకుముందు, భారత దేశం చిన్న అమెరికన్ ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించింది.. అయితే భారతదేశం అంకితభావంతో భారీ అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇదే మొదటిసారి.

ఏఎస్టీ స్పేస్‌మొబైల్ మద్దతు : ఈ మిషన్‌లో అమెరికాకు చెందిన టెక్సాస్ ఆధారిత కంపెనీ ఏఎస్టీ స్పేస్‌మొబైల్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. కొత్త టెక్నాలజీ ద్వారా శాటిలైట్‌లను నేరుగా స్మార్ట్‌ఫోన్‌లకు కనెక్ట్ చేయాలని ఈ కంపెనీ యోచిస్తోంది. పర్వతాలు, అడవులు, సముద్రం మధ్యలో అని తేడా లేకుండా ప్రపంచంలోని ప్రతి మూలలో మొబైల్ నెట్‌వర్క్‌ను అందించడం ఈ సాంకేతికత ఉద్దేశ్యం. ఇప్పుడు మొబైల్ టవర్ లేకుండా కూడా కాల్స్, ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉంటాయి. నెట్‌వర్క్ కవరేజీ ప్రధాన సవాలుగా ఉన్న ప్రాంతాలకు ఇది చాలా కీలకంగా మారనుంది. దీనికి ప్రత్యేక హ్యాండ్‌సెట్ అవసరం లేదు.. ఇది ఇప్పటికే ఉన్న స్టార్‌లింక్ వంటి సాంకేతికతలకు భిన్నంగా ఉంటుంది.

64 చదరపు మీటర్ల యాంటెన్నాతో ఉపగ్రహం : ఈ ఉపగ్రహం యాంటెన్నా సుమారు 64 చదరపు మీటర్లు ఉంటుంది. ఇది సగం ఫుట్‌బాల్ మైదానం పరిమాణానికి సమానం. ఈ ఉపగ్రహం సుమారు 6000 కిలోల బరువు ఉంటుంది. భారతదేశంలోని శ్రీహరికోట నుండి ఇస్రో ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా తక్కువ కక్ష్యలో ఉంచబడుతుంది.

ప్రపంచ కనెక్టివిటీ లక్ష్యం : ఏఎస్టీ స్పేస్‌మొబైల్ "గ్లోబల్ కనెక్టివిటీ గ్యాప్"ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమ టెక్నాలజీ ద్వారా ఏ స్మార్ట్‌ఫోన్‌కైనా నేరుగా ఇంటర్నెట్, బ్రాడ్‌బ్యాండ్ సేవలు లభిస్తాయని కంపెనీ పేర్కొంది. సాంప్రదాయ టెలికాం మౌలిక సదుపాయాలు విఫలమైన లేదా అందుబాటులో లేని ప్రాంతాల్లో కూడా ఈ సాంకేతికత పని చేస్తుంది.

ఇస్రోకు భారీ విజయం : ఈ ప్రయోగం ఇస్రోకు ఒక పెద్ద విజయం, ఇది భారతదేశ రాకెట్, ప్రయోగ వ్యవస్థలపై అమెరికన్ కంపెనీలకు విశ్వాసాన్ని పెంచుతుంది. ఇంతకుముందు, ఎల్‌ఎవి 3 వన్ వెబ్ ఉపగ్రహ కూటమిని రెండుసార్లు విజయవంతంగా ప్రయోగించింది. ఏఎస్టీ స్పేస్‌మొబైల్ పెద్ద ఉపగ్రహాల కారణంగా వాటికి చిన్న ఉపగ్రహాల అవసరం ఉండదని ఇస్రో నిపుణులు అంటున్నారు. :

భారతదేశం కొత్త అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ : ఈ మిషన్‌ను ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ నిర్వహిస్తుంది. ఇది పూర్తిగా కమర్షియల్ లాంచ్, ఇందులో భారత్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపే పని మాత్రమే చేస్తుంది. ఇది ఇస్రోకు విదేశీ పెట్టుబడులకు, ప్రపంచ సాంకేతిక సహకారానికి తలుపులు తెరిచేందుకు రెడీగా ఉంది.

దాని ప్రయోజనాలు ఏమిటి? : ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్ కవరేజ్: ఇప్పుడు మారుమూల ప్రాంతాల్లో కూడా నెట్‌వర్క్ అందుబాటులో ఉంటుంది.
విపత్తు నిర్వహణలో సహాయం: వరదలు, భూకంపం లేదా మొబైల్ టవర్లు పని చేయని ఏదైనా విపత్తు సమయంలో, ఈ సాంకేతికత చాలా ఉపయోగకరంగా ఉంటుంది.చౌక నెట్‌వర్క్: మొబైల్ నెట్‌వర్క్ కంపెనీల ఖర్చులలో తగ్గింపు ఉంటుంది. ఇది వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది.ఈ సేవను (స్పేస్ నుండి డైరెక్ట్ కాల్స్) ఉపయోగించడానికి ఎవరూ సర్వీస్ ప్రొవైడర్లను (ఎయిర్‌టెల్, వోడాఫోన్ వంటి మొబైల్ నెట్‌వర్క్ అందించే కంపెనీలు) మార్చాల్సిన అవసరం లేదని కంపెనీ తెలిపింది. దీని కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొబైల్ నెట్‌వర్క్ ఆపరేటర్‌లతో కలిసి పని చేస్తారు.

2024లో తిరుమల వెంకన్న హుండీ ఆదాయం

ఏడుకొండలపై కొలువు తీరిన వెంకన్న రికార్డుల మీద రికార్డులు నమోదు చేస్తున్నారు. హుండీ ఆదాయంలో తగ్గేదేలే అంటున్నారు. రికార్డులను బద్దలు కొడుతూ కానుకలతో ఫుల్ కలెక్షన్లు రాబడుతున్నారు. దాంతో.. గత కొన్ని నెలలుగా శ్రీవారి.. నెలవారీ హుండీ ఆదాయం 100కోట్లకు ఏమాత్రం తగ్గడం లేదు. నూతన సంవత్సరం నేపథ్యంలో గతేడాది తిరుమల శ్రీవారి హుండీ లెక్కలను టీటీడీ వెల్లడించింది. 2024లో హుండీ ద్వారా వెంకన్నకు 1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ లెక్కన.. సగటున ఒక్కో నెల హుండీ ఆదాయం 113.75కోట్లు టీటీడీ ఖాతాకు జమవుతోంది. సగటున ఒక్క రోజు హుండీ ఆదాయం 3.73కోట్లుగా రికార్డకెక్కుతోంది. గతేడాదిలో జులై, ఆగస్టులో అత్యధికంగా 125 కోట్ల హుండీ ఆదాయం లభించింది. భక్తులు సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా కానుక ప్రియుడైన శ్రీ వేంకటేశ్వరునికి వ్యవసాయ ఉత్పత్తులు, బెల్లం, నవధాన్యాలు, పశువులు, బంగారం, వాహనాలు, విలువైన రాళ్లు, విదేశీ కరెన్సీ, భూమితో సహా వివిధ కానుకలను సమర్పిస్తూ ఉంటారు. శ్రీవారికి ముడుపులు కట్టి హుండీలో భక్తులు చెల్లించే కానుకలు టీటీడీకి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. తిరుమలేశుడి హుండీ ఆదాయం ప్రతి నెల వంద కోట్లు క్రాస్ అవుతుండడంతో వెంకన్న ఆదాయం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఎంతలా అంటే.. కొవిడ్ తర్వాత గత 33 నెలలుగా వంద కోట్ల ట్రెండ్ కంటిన్యూ అవుతోంది. ఈ క్రమంలోనే.. సామాన్య భక్తుల నుండి సంపన్నుల వరకు హుండీలో సమర్పిస్తున్న కానుకలతో గతేడాది శ్రీవారి హుండీ ఆదాయం 1,365 కోట్ల రూపాయలు దాటింది. హుండీ ద్వారా సగటు రోజువారీ సాధారణ రోజుల్లో రూ. 3.6 కోట్లు, వారాంతాల్లో రూ. 3.85 కోట్లుగా ఉంది. డిసెంబర్ 31న అలయానికి హుండీ ఆదాయం రూ. 4.10 కోట్లు వచ్చినట్లు టీటీడీ తెలిపింది. గత ఏడాది సుమారు 99 లక్షల మంది భక్తులు తలలు నీలాలు సమర్పించగా%% 9 లక్షల మంది యాత్రికులు తమ మూడు కత్తెర్లు ఇచ్చారు.2024లో శ్రీవారికి మొత్తం 1,365 కోట్ల హుండీ ఆదాయం లభించింది.
జనవరిలో 116.46 కోట్ల ఆదాయం, ఫిబ్రవరిలో 111.71 కోట్లు, మార్చిలో 118.49 కోట్లు, ఏప్రిల్లో 101. 63 కోట్లు, మే నెలలో 108.28 కోట్లు, జూన్లో 113.64 కోట్లు, జులైలో 125.35 కోట్లు, ఆగస్టులో 125.67 కోట్లు, సెప్టెంబర్లో 114.11 కోట్లు, అక్టోబర్లో 107.30 కోట్లు, నవంబర్లో 111.30 కోట్లు, డిసెంబర్లో 111.27 కోట్లుమొత్తంగా.. ఏడుకొండలస్వామి ఆదాయం కొండలు కొండలుగా పెరుగుతూనే ఉంది. ఇక.. గతేడాది మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ ప్రకటించింది.

మరో అద్భుతానికి శ్రీకారం చుట్టిన చైనా

■ ప్రపంచ మొత్తంలోని సగం విద్యుత్ ■ నా ఎలాంటి కాలుష్యం లేకుండా కేవలం సోలార్ తోనే ప్రాడ్యూస్
■ చైనాలోని ఇన్నర్ మంగోలియాలో భారీ ప్రాజెక్టు ఏర్పాటు

బీజింగ్ : చైనా అంటే అద్భుతాలకు కేరాఫ్ అడ్రస్ అని ఘంటాపథంగా చెప్పవచ్చు. శాస్త్రసాంకేతిక రంగంలో ఇప్పటికీ చైనాను కొట్టిన దేశమే లేదంటే అతిశయోక్తి కాదు. చిన్న చిన్న పరికరాల నుంచి పెద్ద పెద్ద యంత్రాల వరకు ఆ దేశం తయారు చేసే విధానం చూస్తే హౌరా అనిపించకమానదనుకోండి. ఇక ఆ దేశ సంస్కృతి గురించి మరింత చెప్పుకోవచ్చు. భారత్ లాగానే ప్రాచీన ధర్మంతో నడుస్తుంది. బుద్ధిజం అక్కడి ప్రజలు ఎక్కువగా పాటిస్తారు. అన్నట్టు ఈ దేశం గురించి ప్రస్తావన వస్తే ఒక విషయం చెప్పుకోవాలి అదే 'గ్రేట్ వాల్ ఆఫ్ చైనా' ఇది అంతరిక్షం నుంచి చూస్తే కూడా కనిపిస్తుందట. ఇలాంటి మరో అద్భుతమైన ప్రాజెక్టును చైనా ప్రస్తుతం మొదలు పెట్టింది. చైనా ఈ భారీ ప్రాజెక్టును శరవేగంగా కొనసాగిస్తోంది. 'సోలార్ గ్రేట్‌వాల్'ను నిర్మిస్తోంది. ఇది సుమారు 400 కిలో మీటర్ల పొడవుతో.. ఐదు కిలో మీటర్ల వెడల్పుతో చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 100 గిగావాట్ల విద్యుత్ ను ప్రొడ్యూస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టుతో దేశ రాజధాని విద్యుత్ అవసరాలను తీర్చనుంది. ఇప్పటి వరకు 5.4 గిగావాట్ల విద్యుత్ ను ప్రొడ్యూస్ చేసే సోలార్ ప్యానల్స్ అమర్చినట్లు చైనా బహిరంగంగానే ప్రకటించింది.ఇన్నర్ మంగోలియాలోని కబుకీ ఎడారిలో ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మానుష్య ఎడారిని గతంలో సీ ఆఫ్ డెత్‌గా పిలిచుకునేవారు. దీనిపై తాజాగా నాసా ఎర్త్ అబ్జర్వేటరీ స్పందించింది. 'ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్ల కారణంగా ఫొటో వాల్టిక్ సముద్రంగా ఈ ప్రాంతం మారిపోయింద'ని పేర్కొంది.
ఈ ఎడారిలో వేడి వాతావరణం, చదునైన భూమికి పారిశ్రామిక ప్రాంతాలు దగ్గరగా ఉండడంతో సోలార్ ప్రాజెక్టుకు అనువుగా ఉండబోతోంది. నాసా ల్యాండ్ శాట్ 8, 9 ఉపగ్రహాలు ఇక్కడి పరిస్థితిని చిత్రీకరించాయి. డిసెంబర్ 2017, డిసెంబర్ 2024 చిత్రాలను పోల్చి చూస్తే మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తుందని అమెరికా తెలిపింది.
చైనా ఇక్కడ నిర్మించే పవర్ స్టేషన్ ను 'పరిగెత్తే గుర్రం' ఆకారంలో నిర్మించింది. దీన్ని జున్మా సోలార్ పవర్ స్టేషన్ అని పిలుచుకుంటారు.
ప్రపంచంలో అతిపెద్ద సోలార్ ప్యానల్స్ ఇమేజ్‌గా కబుకీ ఎడారి రికార్డు సృష్టించింది. ప్రతీ సంవత్సరం 200 కోట్ల కిలోవాట్ పర్ అవర్ కరెంట్ ను ఈ పవర్ స్టేషన్ ఉత్పత్తి చేయగలదు. చైనాలోని 4 లక్షలు మంది ప్రజల అవసరాలను ఇది తీరుస్తుంది.
ప్రస్తుతం చైనా సోలార్ విద్యుత్ సంస్థలు 3,86,875 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇది మొత్తం ప్రపంచంలోని సామర్థ్యంలో సగానికి సమానం. ఆ తర్వాత అమెరికా 79,364 మెగావాట్లు ఉత్పత్తి చేస్తుంది. ఈ సోలార్ పవర్ స్టేషన్ ప్రస్తుతం ప్రపంచాన్ని ఆలోచింపచేస్తోంది. కాలుష్యం, చమురు భారం నుంచి రక్షించుకునేందుకు సోలార్ మంచి ఆయుధం అని అన్ని దేశాలు అటువైపునకు వెళ్లాల్సిన అవసరం ఉందని అనుకుంటున్నాయి.

మహాయుతి కూటమిలో విభేదాలు?

■ బాబాయ్- అబ్బా య్ కలిసిపోతున్నా రా? ■ రెండుగా చీలిన ఎన్సీపీ మళ్లీ ఒక్కట వు తుందా?
■ అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యి లు

ముంబై : మహారాష్ట్రలో రెండుగా చీలిపోయిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ కలవనుందనే ప్రచారం జోరందుకుంది. డిసెంబర్ 12న శరద్ పవార్ పుట్టినరోజు సందర్భంగా అజిత్ పవార్ దిల్లీలోని తన బాబాయి నివాసానికి వెళ్లారు. అప్పటి నుంచి వారి మధ్య సయోధ్య కుదిరిందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అజిత్ పవార్ తల్లి ఆశాతై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పండరీపుర్ ఆలయాన్ని దర్శించిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఆమె పవార్ కుటుంబంలోని విభేదాలు సమసిపోయి తన కుమారుడు, శరద్ పవార్‌తో కలవాలని దేవున్ని మొక్కినట్లు తెలిపారు. తన కోరిక తీరుతుందని ఆశాతై ఆశాభావం వ్యక్తం చేశారు. అజిత్ పవార్ తల్లి వ్యాఖ్యలపై స్పందించిన ప్రఫుల్ పటేల్ ఎన్సీపీ నుంచి విడిపోయినప్పటికీ శరద్ పవార్‌పై తమకు అమితమైన గౌరవం ఉందన్నారు. ఆయన తండ్రితో సమానమని, పవార్ కుటుంబం మళ్లీ కలవాలని కోరుకుంటున్నట్లు ప్రఫుల్ పటేల్ అన్నారు. వారి వ్యాఖ్యలతో బాబాయి-అబ్బాయి మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.

రెండుగా చీలిన ఎన్సీ పీ : 2023లో నాటకీయ పరిణామాలకు ఎన్సీపీ వేదికైంది. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు శరద్ పవార్ మే నెలలో ప్రకటించారు. కొత్త తరానికి పార్టీని అప్పగిస్తున్నట్లు చెప్పారు. అధ్యక్షుడిని ఎన్సీ పీ సభ్యులు ఎన్నుకోవాలని సూచించారు. అయితే పార్టీ నేతలు, కార్యకర్తల నిరసనల నేపథ్యంలో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఈ పరిణామాలు జరిగిన రెండు నెలలకు 2023 జులైలో అజిత్ పవార్ పార్టీని చీల్చారు. తనకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలతో కలిసి జులైలో బీజేపీ-శివసేన కూటమితో కలిసి ప్రభుత్వంలో చేరారు. పార్టీ పేరు, గుర్తును తమ వర్గానికే కేటాయించాలని

ఈసీని కోరారు.

ఎన్నికల సంఘం పరిష్కారం! : అనంతరం ఎన్సీపీలో వర్గపోరును కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. మహారాష్ట్రలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గమే నిజమైన ఎన్సీపీ అని ఈసీ తేల్చింది. ఆరు నెలల పాటు ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం ఈ మేరకు నిర్ణయానికి వచ్చింది. శాసనసభలో మెజారిటీ నిరూపించుకున్న నేపథ్యంలో ఎన్సీపీ గుర్తు అయిన 'గడియారం' అజిత్ వర్గానికే చెందుతుందని ఈసీ స్పష్టం చేసింది. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో శరద్ పవార్ వర్గం తమ పార్టీకి కొత్త పేరు పెట్టుకునే వీలు కల్పిస్తున్నట్లు ఈసీ పేర్కొంది.

బంగ్లాదేశ్ చొరబాటు దారులకు కేంద్ర సాయం చేస్తోంది

■ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు ■ మహిళలను చిత్ర హింసల కు గురి చేస్తో న్న బీఎస్ఎఫ్ జవాన్లు ■ త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి ఘాటు గా లేఖ రాస్తానన్న దీదీ

కోల్‌కతా: తమ రాష్ట్రంలోకి చొరబాటుదారులు రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమేనంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ బలగాలు బంగ్లాదేశ్ చొరబాటుదారులు తమ రాష్ట్రంలోకి వచ్చేందుకు అనుమతి ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే బీఎస్ఎఫ్ బలగాల వెనకున్నది కేంద్ర ప్రభుత్వమేనని.. వాళ్లు చెప్పడం వల్లే చొరబాటుదారులను బీఎస్ఎఫ్ రాష్ట్రంలోకి అనుమతిస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వానిది నీచమైన బ్లూ ప్రింట్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ చొరబాటు దారులు రాష్ట్రంలో శాంతికి విఘాతం కల్గిస్తున్నారని కూడా మమత బెనర్జీ వెల్లడించారు.రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ఇస్లాంపూర్, సితాయ్, చోప్రా సహా అనేక సరిహద్దు ప్రాంతాల ద్వారా చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని.. ఇందుకు బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అన్నారు. ముఖ్యంగా డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు ఆ సమాచారం వచ్చినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా బీఎస్ఎఫ్ బలగాలు మహిళలను చిత్ర హింసలకు గురి చేస్తున్నట్లు మమత బెనర్జీ ఆరోపించారు.
దీని గురించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా లేఖ రాస్తానని కూడా వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా సరిహద్దులను కాపాడే బాధ్యత తమపై లేదని.. బీఎస్ఎఫ్ బలగాలే ఆ బాధ్యతను నిర్వర్తించాలని గుర్తు చేశారు. చొరబాట్ల గురించి ఎవరైనా తమ ప్రభుత్వాన్ని తప్పు పడితే.. ఆ బాధ్యత బీఎస్ఎఫ్ బలగాలదేనని గట్టిగా చెబుతానంటూ వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా.. పశ్చిమ బెంగాల్ - బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలు ఉన్నాయని మమతా బెనర్జీ చెప్పారు. అలాగే బెంగాల్ మరియు బంగ్లాదేశ్ ప్రజలు ఒకే భాష మాట్లాడుతూ, ఒకే విధమైన

మెట్రో విస్తరించినందుకు కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉత్తర హైదరాబాదకు మెట్రో రైలు విస్తరణకు ఆదేశాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కి నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి ముఖ్య సబ్యుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వి ఎస్ రెడ్డి ని, ఎం పి ఈటెల రాజేందర్, యం ల్ ఏ శ కే వివేకానంద గౌడ్ ని, యం ల్ ఏ రాజశేకర్ రెడ్డి లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. కైటియ అధ్యక్షుడు లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్. మెట్రో రైల్ సాధన ముమ్మాటికి ప్రజల విజయమని, ప్రజా స్వామ్యంలో ప్రజలు తలుచుకొంటే ఏదైనా సాధ్యం - కైటియ అధ్యక్షుడు - డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి గత రెండు సంవత్సరాల నుండి చేస్తున్న ప్రయత్నాలు ఫలించి మరియు ఉత్తర హైదరాబాద్‌కు అందని ద్రాక్షగా ఉన్న ప్యారడైజ్- మేడ్చల్, జేబీఎస్ - శామీర్ పేట్ వరకు మెట్రో రైల్ విస్తరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నూతన సంవత్సర కానుకగా అందించడం పట్ల నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి ముఖ్య సబ్యుడు మరి యు కైటియ అధ్యక్షులు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలి పారు. డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ హైద రాబాద్ మెట్రో రైలు ఫేజ్ -2 లో భాగంగా ప్యారడైజ్-మేడ్చల్ (23 కిలోమీటర్లు), జెబీఎస్-శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో రైల్ కారిడార్లకు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) చేసేలా అధి కారులకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఉత్తర హైదరాబాద్ ప్రజలకు పండుగ వాతా వరణం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ మెట్రో రైల్ విస్తరణతో నార్త్ సీటీ మరింత వేగంగా అభివృద్ధి చెందడం తోపాటు తో పాటు, ఉత్తర తెలంగాణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తోలగబోతున్నాయని విశ్వాసం వ్యక్తంచేశారు. డా. ఓరుగంటి వెంక టేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, మెట్రో రైల్ కోసం ఇరవై ఇదు వేల మంది ఆన్ లైన్ పిటిసన్ సంతకాలు చేసారని మరియు గల్లి నుండి ఢిల్లీ వరకు ఉన్న నాయకులను అధికారులను కలిసి మెట్రో రైల్ యొక్క ఆవశ్యకతను వివరించి వినతిపత్రాలను అందించామని తెలియజేసారు.



నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం

- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి
- గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం: సీఎం చంద్రబాబు

అమరావతి :- 'నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్లూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు. "గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులను-వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళింకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి." అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి : 'సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లూ వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు.



సూపర్ సిక్స్ పథకాలకు గ్రీన్ సిగ్నల్

- వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం
- పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రం కూడా విడుదల
- పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ
- ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులపై విద్యాసంస్థల యాజమాన్యాల చర్చలు
- ఏపీ కేబినెట్‌లో ముఖ్య నిర్ణయాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారు. వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే ఫించన్ పెంపు, దీపం పథకాలను, మెగా డీఎస్సీ ప్రకటన, అన్న కాంటీన్ల పునరుద్ధరణ వంటి వాటిని అమలు చేశారు. అలాగే మరికొన్ని హామీలను కూడా అమలు చేసే దిశగా సీఎం ముందుకు వెళ్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే పలు కీలక పథకాలకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు.

ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం : మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జగన్ 21వేల కోట్ల రూపాయల ఉద్యోగుల సేవింగ్ నిధులు మళ్లించాడని.. ఉద్యోగులకు ఎలా న్యాయం చేయాలనే దానిపై చర్చ జరిపారు. జగన్ ఉద్యోగులకు చేసిన నష్టం భర్తీకి ప్రత్యామ్నాయం చూసి వారికి న్యాయం చేయాలని సీఎం సూచించారు. ఆర్థిక వెసులుబాటు బట్టి ఒక్కో ఎన్నిక హామీ అమలు చేసుకెల్దామన్నారు సీఎం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఫించన్ పెంపు, అన్న కాంటీన్ల పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశామని తెలిపారు. కొత్త ఏడాది ఆర్థిక వెసులుబాటు బట్టి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు ఒక్కొక్కటీ ప్రారంభిద్దామని మంత్రులతో చంద్రబాబు అన్నారు. కళాశాలలకు ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ నేరుగా ప్రభుత్వం చెల్లిస్తుంది కాబట్టి ఎక్కడా విద్యార్థులు చదువుకు ఇబ్బంది పడకుండా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ భారం విద్యార్థులపై లేకుండా కళాశాలలకు దశల వారీ చెల్లింపులు చేస్తూ విద్యాసంస్థలు, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

సర్టిఫికెట్లు ఆపొద్దు : "మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే" అని సీఎం అన్నారు. ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణంపై మంత్రుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగిన తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ముందు అమలు జరుపాలని ఆయన కోరారు. ఫీజు రీ ఇంబర్సెంట్ కొంత విడుదల చేయాలని.. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎవరూ ఆపవద్దని వెంటనే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌కు కేబినెట్ చెప్పింది. ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు వెంటనే చెప్పాలని చంద్రబాబు ఆదేశించారు. రెవిన్యూ సదస్సులు వలన ఎన్ని దరఖాస్తులు వచ్చాయని.. ఎన్ని పరిష్కారం అయ్యాయని సీఎం ప్రశ్నించగా.. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేల కు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సమస్యల కోసం అర్జీదారులు పదే పదే రాకూడదన్నారు. ఒకే సమస్యపై పదే పదే తిరగకుండా ఎంత త్వరగా పరిష్కారం చూపామన్నదే కీలకం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
- ప్రతి మండలంలో మూడు రోజులపాటు సేవలు అందించనున్న మొబైల్ వ్యాన్

కృష్ణా జిల్లా : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్‌ను గురువారం రాత్రి మంగళగిరి లోని క్యాంపు కార్యాల యంలో ప్రారంభిం చారు. మచిలీపట్నం పార్ల మెంటు సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారి చొరవతో భారత్ ఎల క్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహ నాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిం చేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు రోజు లపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మొమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యా న్సర్ ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి.ఈ సంచార క్యాన్స ర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలి పారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులుమండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార రాజా, కాగిత కృష్ణప్రసాద్ గారు, వెనిగెండ్ల రాము,బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డి. కె. బాలాజీ, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

కోటిమంది కార్యకర్తల బీమాకు
అవగాహన ఒప్పందం

- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఓయు
- జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్

అమరావతి: మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేష్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31,2025వరకు కోటిమంది కార్యకర్తల భీమా కోసం తొలివిడతలో రూ.42కోట్ల

రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది.

ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138కోట్లు ఖర్చుచేశారు. గత అరాచక ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటుచేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు

కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ తోపాటు కృష్ణాజిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

- రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (సి యు డబ్ల్యూ) 2025 మీడియా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే.విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, కె.రాంనారాయణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, ఐజేయు, కె. సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు, కల్కూరి రాములు, ఉప ప్రధాన కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, కె. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, యం. వెంకట్ రెడ్డి, కోశాధికారి, టీయుడబ్ల్యూజే, ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, టీయుడబ్ల్యూజే, హెచ్.యూ.జే. అధ్యక్షులు, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గురువారం నాడు గృహ నిర్మాణ, సమాచార, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు మంత్రిగారికి శుభాకాంక్షలను తెలియజేశారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ.జి. శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ శ్రీ వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్ తదితర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీల కోసం పోరాటం చేస్తాం

- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో
- వరంగల్ కోటలో నివాళి అర్పించిన బీసీ నాయకులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత స్వతంత్ర పోరాటంలో ముందుండి పోరాడిన బీసీ బిడ్డ బత్తిని మొగిలయ్య గౌడ్ జయంతి వేడుకలు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ జిసుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ ఆధ్వర్యంలో ఈ రోజు వరంగల్ కాకతీయ తూర్పు కోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగని యాదగిరి గౌడ్ లు మాట్లాడుతూ వీరోచిత పోరాటం చేసిన బత్తిని మొగిలయ్య గౌడ్ గారికి బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ తరపున 107వ జయంతి పురస్కరించుకొని ఇవే మా ఘన నివాళి అర్పిస్తున్నమని, బత్తిని మొగిలయ్య గౌడ్ తన కులవృత్తి అయిన కల్లుగీతను చేసే పేదవాడు అయిన ఉద్యమ స్ఫూర్తితో 1946 ఆగస్టు 11 ఆదివారం రోజున ఉదయం ఏడు గంటలకు జెండా ఎగురవేయడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో భూపతి కృష్ణమూర్తి హైగ్రీవ చారి బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారని హయగ్రీవ చారి జెండా ఎగురవేయగా పిల్లలు పెద్దలు జై కొడుతుండగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది అప్పుడే సుమారు 200 మంది రజాకార్లు వారి అనుచాయిలతో కాసిం షరీఫ్ అనే రజాకార్ ఆధ్వర్యంలో జెండాను ఎత్తిన నాయకులను నిజాం అనుకూల నినాదాలు చేస్తూ ప్రాంతానికి చేరుకున్నారని ఎగిరిన జెండాను చూసి రజకార్లకు కోపం కట్టలు తెంచుకుందన్నారు. రజాకార్లు రామస్వామి గౌడ్ ఇల్లును విషయం ఆర్య సమాజ్ కార్యకర్త చెప్పడంతో ఒక్కసారిగా నివ్వరా పోయి ఇంటి వైపుకు పరుగులు తీశాడు తన ఇంటి వెనక నుండి లోపలికి వెళ్లి పదునైన కత్తి తీసుకుని రజాకార్ల మూక మీద ఒక్కసారిగా దాడి చేశాడు అందర్నీ తరిమికొట్టాడని రజాకార్ల నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో పాటు రజాకార్లంతా చీమల పుట్ట చెదిరినట్టుగా చెదిరిపోయారని రజాకార్లు రెండోసారి మొగిలిపై మూకుమ్మడి దాడి చేసినప్పటికీ వారిని తరిమేశాడు మూడోసారి జరిగిన దాడిలో కాశీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య గౌడ్ వైపుకు వస్తున్నప్పుడు మొగిలయ్య తన శత్రువుని నడకడానికి తన కత్తి పైకి ఎత్తగా ఆ కత్తితన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్యలో చిక్కుకుంది ఇదే అదునుగా భావించిన షరీఫ్ మొగులయ్య గుండెల మీద పొడిచాడు అది మొదలు రజాకార్లు మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడు అయినాడని ఆయన స్ఫూర్తితో నేటి బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగని యాదగిరి గౌడ్, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ జిసుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి, నంద గోపాల్, ఉదయ్ కుమార్, సతీష్, గట్టు నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఎన్‌రెడ్డి బాటలోనే ఐఏఎస్ అరవింద్..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫార్ములా ఈ రేసింగ్ కేసుకు సంబంధించి ఈడీ అధికారులకు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ లేఖ రాశారు. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. రేపు అరవింద్ విచారణకు రావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన దుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు దుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది.

మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

సావిత్రీబాయి ఫూలేకి
కేసీఆర్ ఘన నివాళి

తె

హిమాచలంను కప్పేసిన మంచు దుప్పటి

పర్యాటకులతో కిటకిటలాడుతున్న హిమగిరులు

దేశంలో క్రమంగా చలి పెరుగుతోంది. ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో మంచు కురుస్తోంది. ముఖ్యంగా హిమాలయ పర్వతాల దేశంలో క్రమంగా చలి పెరుగుతోంది. ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో మంచు కురుస్తోంది. ముఖ్యంగా హిమాలయ పర్వతాల సమీపంలోని రాష్ట్రాల్లో తీవ్రంగా కురుస్తున్న మంచుతో సరికొత్త అందాలను సంతరించుకుంటున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ లో మంచు కురుస్తుండడంతో కనిషి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం ఉదయం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చార్ధామ్ క్షేత్రాల్లో ఒకటైన బద్రీనాథ్ లో మంచు ఆలయ పరిసరాల్లో విపరీతంగా మంచుకురిసింది. మంచు వర్షంలా కురవడంతో.. బద్రీనాథ్ దేవాలయం మంచు దుప్పటి కప్పుకుంది. ఆలయం ఆవరణలోని మెట్లు, బహిరంగ ప్రదేశం, ఆలయ గోపురాలపై మంచుగడ్డలు పేరుకుపోయాయి. ఇల్లు రహదారులు పూర్తిగా హిమం లో కలిసిపోయాయి. ఎడతెరపి లేని హిమపాతానికి రహదారి వెంట వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉత్తరాఖండ్లోని బద్రీనాథ్ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ మంచువర్షం స్థానికులను చలికి గడగడలాడేలా చేస్తున్నా.. మంచు కురుస్తున్న దృశ్యాలు చూపరులకు కనువిందు చేస్తున్నాయి.

హిమాచల్ప్రదేశ్లో భారీగా మంచు కురుస్తోంది. వివిధ జిల్లాలో ఎడతెరపి లేకుండా వస్తున్న హిమపాతం కారణంగా పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పలు జిల్లాలు మంచుతో కప్పబడి వెండి వెన్నెలలా మెరిసిపోతూ స్వర్గధామంలా కనిపిస్తూ చూపరులను ఆకట్టుకుంటుంది.

భారీగా మంచు

ప్రస్తుతం హిమాచల్లో భారీగా మంచు పడుతోంది. శుక్రవారం లాహౌల్ %-% స్పితి, మనాలి ఎగువ ప్రాంతాల్లో భారీగా మంచు కురిసింది. సోలాంగ్ వ్యాలీ, రోహ్తంగ్పాస్, అటల్ టన్నెల్ ప్రాంతాలు మంచుతో పర్యాటకుల ఆహ్వానిస్తున్నాయి. న్యూఇయర్కి తోడు మంచు అందాలు పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కొండ ప్రాంతానికి పోటెత్తుతున్నారు. సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి. మరోవైపు భారీగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది గత వారం రోజుల్లో 30 వేల మందికి పైగా ప్రజలు మనాలిని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 10 వేల వాహనాలు పట్టణంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. సోలాంగ్ వ్యాలీలో భారీగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ కారణంగా సుమారు 1,000 వాహనాలు అక్కడ చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఆయా వాహనాల్లో దాదాపు 5000 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పర్యాటకులను కులు పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.

కనిష్ట ఉష్ణోగ్రతలో మెరుగుదల

రాజధాని సిమ్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలో మెరుగుదల కనిపిస్తోంది. గత రోజులతో పోలిస్తే, బుధవారం సిమ్లాలో కనిష్ట పాదరసం 7.6 డిగ్రీల సెల్సియస్గా నమోదైంది, ఇది ఇతర ప్రాంతాలతో పోలిస్తే కొంత ఉపశమనం. ఇది కాకుండా, మనాలిలో కనిష్ట ఉష్ణోగ్రత 2.4 డిగ్రీలు, కల్ప -3.8 డిగ్రీలు, రెకాంగ్ పియో -0.7 డిగ్రీలు, సియోబాగ్ -0.3 డిగ్రీలు, సరహన్ 0.5 డిగ్రీలు, సుందర్నగర్ 3.2, భుంతర్ 2.9 డిగ్రీలు, ధర్మశాలలో 5.9, ఉనా 4.6, నహాన్లో ఉన్నాయి. పాలంపూర్లో 5, కాంగ్రాలో 5.2, మండిలో 5.2 బిలాస్పూర్లో 5.7 డిగ్రీల సెల్సియస్, 7.7, హమీర్పూర్లో 5.8, చంబా 5.1, కుఫ్రీలో 5.6 డిగ్రీల సెల్సియస్లు నమోదయ్యాయి.

తక్కువగా దృశ్యమానత

మైదాన ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా ఉదయం, సాయంత్రం దృశ్యమానత తక్కువగా ఉంటుంది. విజిబిలిటీ తక్కువగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బిలాస్పూర్, మండి, ఉనా, నహాన్లలో ఉదయం దట్టమైన పొగమంచు కనిపిస్తోంది. భక్రా డ్యామ్, బల్హ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. డిసెంబర్ 27న హిమాచల్లోని కొండ ప్రాంతాలలో మంచు కురిసింది. న్యూ ఇయర్లో మంచు కురవడం వల్ల, పర్యాటకుల ముఖాలు ఖచ్చితంగా కొంత నిరాశకు లోనవుతాయి, అయితే రోహ్తంగ్, లాహౌల్ స్పితిలలో మంచు ఇప్పటికీ కనిపిస్తుంది. హిమాచల్ ప్రదేశ్లోని కొన్ని చోట్ల ఉష్ణోగ్రత సున్నా కంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం ఆరు నగరాల్లో ఉష్ణోగ్రత సున్నా కంటే దిగువకు పడిపోయింది. హిమాచల్ ప్రదేశ్లో అత్యల్ప ఉష్ణోగ్రత -16.7 డిగ్రీల సెల్సియస్ వద్ద టాబోలో నమోదైంది. సుందర్నగర్లో గరిష్ట ఉష్ణోగ్రత 21.8 డిగ్రీల సెల్సియస్గా నమోదైంది.

కొత్త సంవత్సరంలో మంచు కురవకపోవడంతో పర్యాటకులు నిరాశకు గురయ్యారు. వాతావరణ కేంద్రం సిమ్లా ప్రకారం, రాబోయే రోజుల్లో వాతావరణం మళ్లీ మారుతుంది. జనవరి 2, 3 తేదీల్లో రాష్ట్రంలోని ఎత్తైన శిఖరాలపై తేలికపాటి మంచు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ అంచనా వేసింది. జనవరి 4 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, మంచు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో, సిమ్లా, మనాలిలో భారీ హిమపాతం ఉండవచ్చు. దీంతో పర్యాటకులు మరోసారి హిమపాతాన్ని వీక్షించనున్నారు. ఈ సీజన్లో సిమ్లా, మనాలిలో మూడు సార్లు మంచు కురిసింది. పశ్చిమ డిస్టబెన్స్ ప్రభావంతో రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో మంచు కురిసే అవకాశం ఉందని, జనవరి 4 నుంచి జనవరి 7 వరకు మైదాన ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సిమ్లాకు చెందిన వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త సందీప్ శర్మ తెలిపారు.

చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు

ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ విపరీతమైన చలితో వణికిపోతుంది. చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం చలిమంటలు వేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొండ ప్రాంతాలలో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువకు

యంత్రాంగం అప్రమత్తం

ఇదిలా ఉండగా, వాతావరణ శాఖ జారీ చేసిన సూచనలతో స్థానిక యంత్రాంగం అప్రమత్తమైంది. ముఖ్యంగా లాహౌల్ స్పితి, కులు, కిన్నౌర్, సిమ్లా, చంబా జిల్లాల్లో హిమపాతం సమయంలో రోడ్లు మూసుకుపోయే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నారు. గత మంచు కారణంగా ఈ జిల్లాల్లో 100కు పైగా రోడ్లు ఇప్పటికీ మూసుకుపోయాయి. హిమపాతం సమయంలో పర్యాటకులు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని, ఎటువంటి సన్నాహాలు లేకుండా ఎత్తైన ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల్లో నిరంతర తగ్గుదల నమోదవుతోంది. లాహౌల్-స్పితిలోని టాబో, సంధో, కుకుమ్సేరి వంటి ప్రాంతాల్లో బుధవారం ఉష్ణోగ్రతలు -16.7 డిగ్రీలు, -11.2 డిగ్రీలు, -9.4 డిగ్రీలకు చేరుకుంది. ఈ ప్రాంతాలు హిమాచల్ ప్రదేశ్లో అత్యంత శీతలంగా ఉన్నాయి. తీవ్రమైన చలితో ఇక్కడ జనజీవనం అస్తవ్యస్తమై సహజ నీటి వనరులు స్తంభించాయి.

సత్య ఎంవిఎస్, హైదరాబాద్

రెస్క్యూ ఆపరేషన్

కులులో చిక్కుకున్న వేలాది మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. సోలంగ్ నాలా వద్ద 1000కిపైగా వాహనాలు చిక్కుకుపోవడంతో డిసెంబరు 27న రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. స్నో రిసార్ట్ వద్ద చిక్కుకున్న 5 వేల మందిని కాపాడినట్లు పేర్కొన్నారు. వెయ్యికిపైగా వాహనాల్లో చిక్కుకున్న పర్యటకుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్లో మరికొద్ది రోజుల పాటు భారీ హిమపాతం, శీతల గాలులు కొనసాగుతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. రెండు రోజుల పాటు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. లహౌల్-స్పితి, చంబా, కాంగ్రా, కులు, షిమ్లా, కిన్నౌర్ సహా ఆరు జిల్లాల్లో భారీ వర్షం, హిమపాతం నమోదయ్యింది. జనవరి తో బిలాస్పూర్, హమీర్పూర్, ఉనా జిల్లాతో పాలు మండి, కులు, చాంబా జిల్లాల్లో శీతల గాలులు కొనసాగాయి . కొన్ని ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనాల్లో ప్రయాణించేవారు జాగ్రత్తగా నడపాలని సూచించింది.

విరాట్ - రోహిత్ పేలవ ఫామ్.. ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించదు

ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్లో భారత్ స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేలవ ఫామ్తో సతమతమవుతున్నారు. కోహ్లీతో పోలిస్తే రోహిత్ మరింత దారుణమైన ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. సిడ్నీ వేదికగా ఆసీస్తో చివరి టెస్టు మ్యాచ్ను టీమ్ఇండియా శుక్రవారం నుంచి ఆడనుంది. ఇది ముగిశాక.. ఇంగ్లండ్తో మూడు వన్డేల సిరీస్లో భారత్ తలపడనుంది. ఈ సిరీస్ నుంచి రోహిత్ - విరాట్కు విశ్రాంతి ఇస్తారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి ఆ తర్వాత నేరుగా టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ (2025) బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో భారత సీనియర్ ప్లేయర్ల ఫామ్పై ఆసీస్ మాజీ కెప్టెన్ షేన్ వాట్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అతడు ఐసీసీ అంబాసిడర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్కు వెళ్లేందుకు అంగీకరిస్తే బాగుండేదని వాట్సన్ వ్యాఖ్యానించాడు.

ఇప్పుడు విరాట్, రోహిత్ టెస్టు ఫామ్ ఆందోళనకరంగానే ఉంది. అయినంతమాత్రాన వారిద్దరిని తక్కువగా అంచనా వేయకూడదు. వన్డే ఫార్మాట్కొచ్చేసరికి పరిస్థితి వేరుగా ఉంటుంది. దుబాయ్లో ఆడతారు. అక్కడ పిచ్లు బ్యాటింగ్కు అనుకూలం. వన్డేల్లో మరింత స్వేచ్ఛగా ఆడతారు. మరీ ముఖ్యంగా విరాట్ కోహ్లీ అత్యంత ప్రమాదకారి. అన్ని ఫార్మాట్లలోనూ అతడు మాస్టర్. అతడి గణాంకాలను చూస్తేనే అర్థమవుతుంది. మనస్సును నియంత్రణలో ఉంచుకుని ఆడతాడు. మరోసారి ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ ఆటను చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. రోహిత్ ఆటేంటో వన్డే ప్రపంచ కప్లో చూశాం. ప్రత్యర్థి నుంచి మ్యాచ్ను వేగంగా లాగేసేందుకు ప్రయత్నిస్తాడు అని వాట్సన్ తెలిపాడు.

ఆ పోరు కోసమే.. : ఐసీసీ ఈవెంట్లలో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఎవరూ మిస్ కావాలని కోరుకోరు. అయితే, పాకిస్థాన్కు భారత్ వెళ్లకూడదని నిర్ణయించుకోవడంతో చూడలేకపోతామని చాలా మంది బాధపడ్డారు. చివరికి హైబ్రిడ్ మోడల్కు పాక్ అంగీకరించడంతో ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు. క్రికెట్ ప్రపంచంలో ఇదే అతిపెద్ద మ్యాచ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు అని వ్యాఖ్యానించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది.

మను బాకర్, గుకేశ్ సహా నలుగురికి ఖేల్రత్న

32మందికి అర్జున పురస్కారాలు

దిల్లీ: భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్చంద్ ఖేల్రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది.

చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్ను ఈ అవార్డులు వరించాయి.

అలాగే, 32మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం.

జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

ఇదీ ఖేల్ రత్నాల ఘనత

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్డ్ డబుల్స్లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

హర్మన్ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్

ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్లో చైనా ప్లేయర్పై అద్భుత విజయంతో ఛాంపియన్గా నిలిచాడు. ఒలింపిక్స్లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్లో ప్రవీణ్ కుమార్ హై జంప్ 64 విభాగంలో బంగారు పతకం సాధించాడు.

అర్జున అవార్డులు వీరికే..

జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్)
అన్ను రాణి (అథ్లెటిక్స్)
నీతు (బాక్సింగ్)
స్వీటీ బురా (బాక్సింగ్)
వంతిక అగర్వాల్ (చెస్)
సలీమా (హాకీ)
అభిషేక్ (హాకీ)
సంజయ్ (హాకీ)
జర్మన్ప్రీత్ సింగ్ (హాకీ)
సుఖ్జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
సరబ్జోత్ సింగ్ (షూటింగ్)
అభయ్ సింగ్ (స్క్వాష్)
సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
అమన్ (రెజ్లింగ్)
రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
జీవాంజి దీప్తి ((పారా అథ్లెటిక్స్)
అజీత్సింగ్ ((పారా అథ్లెటిక్స్)
సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్)
హెచ్. హోకాటో సీమ (పారా అథ్లెటిక్స్)
సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్)
నవ్దీప్ (పారా అథ్లెటిక్స్)
నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్)
తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్)
నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)
మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్)
కపిల్ పర్మార్ (పారా జుడో)
మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)
అర్జున అవార్డు (లైఫ్టైమ్)
సుచా సింగ్ (అథ్లెటిక్స్)
మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)
ద్రోణాచార్య అవార్డులు (కోచ్లు)
సుభాష్ రాణా (పారా షూటింగ్)
దీపాలీ దేశ్పాండే (షూటింగ్)
సందీప్ సంగ్వాన్ (హాకీ)
లైఫ్టైం కేటగిరీలో..
మురళీధరన్ (బ్యాడ్మింటన్)
అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్బాల్)

రూ. 6 వేల కోట్ల పోంజీ స్కామ్

గిల్, సాయి సుదర్శన్లకు సీఐడీ సమన్లు!

గుజరాత్తోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోంజీ కుంభకోణం సెగ క్రికెటర్లనూ తాకింది. బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి రూ.6 వేల కోట్లను సేకరించిన బీజెడ్ గ్రూప్ సీఈవో భూపేంద్ర సింగ్ ఝలాను ఇప్పటికే గుజరాత్ సీఐడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్మన్ గిల్ తోపాటు సాయి సుదర్శన్, రాహుల్ తెవాతియా, మోహిత్ శర్మ వంటి పలువురు ఇందులో పెట్టుబడి పెట్టినట్లు తాజాగా బయటకొచ్చింది.

బీజెడ్ గ్రూప్నకు చెందిన రూ.450 కోట్లకు సంబంధించి లావాదేవీలపై సీఐడీ ఆరాతీస్తోంది. అందులోభాగంగా గుజరాత్ క్రికెటర్లకు సమన్లు జారీ చేయనుంది. వారి నుంచి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనుంది. అహ్మదాబాద్ మిర్రర్ నివేదిక ప్రకారం..

ఇందులో గిల్ రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంది. అతడు కాకుండా.. మిగతా క్రికెటర్లు తక్కువ మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శుభ్మన్ గిల్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే.

అది ముగిసి భారత్కు వచ్చాక గిల్కు సమన్లు జారీ చేసి.. విచారణ చేపట్టే అవకాశం ఉంది. తమ సంస్థ ద్వారా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేటు ఇస్తామని గుజరాత్లోని పలు ప్రాంతాల ప్రజలను భూపేంద్ర సింగ్ నమ్మించారు.

కొద్దికాలం తర్వాత సంస్థ పనితీరుపై అనుమానం రావడంతో ఈవిషయంపై మూడు నెలల క్రితం కొందరు వ్యక్తులు సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.

ఈ కేసులో ఇప్పటివరకు సంస్థకు చెందిన 10 మందికి పైగా ఏజెంట్లను అధికారులు అరెస్ట్ చేశారు. ఫైనాన్షియల్ సర్వీస్ సంస్థకు చెందిన గాంధీనగర్, ఆరావళి, సబర్కాంత, మెహసానా, వడోదరలోని కార్యాలయాలపై దర్యాప్త సంస్థ అధికారులు ఇప్పటికే దాడులు చేశారు. ప్రజల డబ్బుతో నిందితుడు విలాసవంతమైన కార్లు, భవనాలు కొనుగోలు చేసినట్లు, వివిధ విద్యాసంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు అధికారులు గుర్తించారు.

రోహిత్‌కు విశ్రాంతినిస్తారా?

సిడ్నీ టెస్టులో కెప్టెన్‌గా బుమ్రా?

బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టు భారత జట్టుకు అత్యంత కీలకం. సిరీస్ను కోల్పోకుండా ఉండాలంటే ఈ మ్యాచ్లో తప్పకుండా గెలవాల్సిందే. అయితే, కీలకమైన ఈ పోరుకు ముందు భారత జట్టు కూర్పు అత్యంత క్లిష్టంగా మారింది. ఏకంగా సారథి రోహిత్ శర్మకు విశ్రాంతి ఇస్తారనే కథనాలు వస్తున్నాయి. పేలవ ఫామ్తో సిరీస్లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించని విషయం తెలిసిందే. దీంతో అతడిని విశ్రాంతి పేరుతో పక్కన పెడతారని తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా రోహిత్ విషయంలో కఠినంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ గైర్హాజరీలో మరోసారి భారత జట్టును జస్ప్రీత్ బుమ్రానే నడిపించనున్నాడు. ఇప్పుడు జట్టుకు అతడే వైస్ కెప్టెన్. అంతేకాకుండా, పెర్త్ టెస్టులో బుమ్రా నాయకత్వంలోనే టీమ్ఇండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

ఏం చేస్తారో ఏమో.. స్పిన్నర్లమైనే ద్యూఎష్టి..!

రోహిత్కు విశ్రాంతి ఇచ్చి గత మ్యాచ్లో ఆడని శుభ్మన్ గిల్కు ఛాన్స్ ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోందని కథనాలు వస్తున్నాయి. అప్పుడు యశస్వి జైస్వాల్తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ను ప్రారంభిస్తాడు. మెల్బోర్న్ మ్యాచ్లో రోహిత్ ఓపెనర్గా రావడంతో కేఎల్ వన్డౌన్కు మారాడు. ఈ సిరీస్లో ఓపెనర్గా విజయవంతమైన కేఎల్.. వన్డౌన్లో మాత్రం విఫలమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తనకిష్టమైన ప్లేస్కు రావొచ్చు. అలాగే ఈ సిరీస్లో తన స్థాయి ప్రదర్శన ఇవ్వడంలో విఫలమైన రిషభ్ పంత్ను పక్కన పెట్టేయనున్నట్లు తెలుస్తోంది. అతడికి బదులు ధ్రువ్ జురెల్ను తీసుకొనేందుకు మేనేజ్మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. పెద్దగా ప్రభావం చూపని ఆకాశ్ దీప్ స్థానంలోనూ యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణకు ఛాన్స్ దక్కనుంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా వైదొలిగినట్లు ఇప్పటికే ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు.

ఇది గెలిస్తే రేసులో ఉంటాం..

ఆసీస్ గడ్డపై బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో భారత్ అడుగు పెట్టింది. తొలి మ్యాచ్లోనే గెలిచి పర్యటనను ఘనంగా ప్రారంభించింది. ఇక గులాబీ టెస్టులో ఘోర ఓటమితో ఇబ్బంది పడింది. ఆ తర్వాత గబ్బా టెస్టులో భారత పోరాటానికి వరుణుడు కలిసొచ్చాడు. డ్రాతో సరిపెట్టుకోగలిగాం. కానీ బాక్సింగ్ డే టెస్టులో మాత్రం ఒకరిద్దరు మినహా.. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పరాభవం ఎదురైంది. దీంతో 2-1 ఆధిక్యంలోకి ఆసీస్ కొనసాగుతోంది. ఇప్పుడు సిడ్నీలో విజయం సాధించకపోతే సిరీస్ ఓటమితోపాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ ఆశలు కూడా గల్లంతు కావడం ఖాయం.

ఈ జోష్ ఎల్లకాలం ఇలాగే ఉండాలి

పుష్ప స్టైల్లో క్రికెట్ ఆడిన వినోద్ కాంబ్లీ..

భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం క్షీణించడంతో కొన్నిరోజుల క్రితమే ఆస్పత్రిలో చేరాడు. థానే ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. వైద్య పరీక్షల్లో కాంబ్లీకి మూత్రపిండాల సమస్యలు, మెదడులో రక్తం గడ్డకట్టిందని తేలింది. అయితే చికిత్స తీసుకోవడంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడీ మాజీ క్రికెటర్. వినోద్ కాంబ్లీ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా చాలా వీడియోలు, ఫోటోలు బహిర్గతమయ్యాయి. వీటిని చూసి క్రికెట్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సంవత్సరం తొలిరోజు వినోద్ కాంబ్లీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. సుమారు పది రోజుల చికిత్స తర్వాత, అతను భివాండిలోని అక్రిత్ హాస్పిటల్ నుంచి బయటకు వచ్చాడు. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలియజేస్తూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంబ్లీ వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించాడు.ఇక డిశ్చార్జ్ సమయంలో వినోద్ కాంబ్లీ చాలా ఉత్సాహంగా కనిపించాడు. టీమ్ ఇండియా జెర్సీ, తలపై టోపీ, కళ్లకు గాగుల్స్తో గతంలో కంటే భిన్నంగా దర్శనమిచ్చాడు. అంతేకాదు బ్యాట్ తీసుకుని పుష్ప స్టైల్తో తగ్గేదేలే అంటూ ఆసుపత్రిలో క్రికెట్ కూడా ఆడాడు. ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లే సమయంలో వైద్యులు, సిబ్బంది, ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు కాంబ్లీ. కాగా త్వరలోనే ఈ టీమిండియా మాజీ క్రికెటర్ మైదానంలోకి రానున్నాడని, శివాజీ పార్క్ మైదానంలో సిక్సర్లు, ఫోర్లు బాదేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు. మరోసారి సచిన్ టెండూల్కర్తో కలిసి ప్రాక్టీస్ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నాడు.

కొత్త ఏడాది మొదటిరోజే 14 ఏళ్ల రికార్డ్‌ను

బ్రేక్ చేసిన కుశాల్ పెరీరా

కొత్త సంవత్సరం 2025లో మొదటి అంతర్జాతీయ మ్యాచ్లోనే కుశాల్ పెరీరా ధాటిగా ఆడి రికార్డ్ సృష్టించాడు. న్యూజిలాండ్తో జరిగిన మూడో టీ20 మ్యాచ్లో తన తుఫాన్ సెంచరీతో జట్టుకు సంవత్సరంలో మొదటి రోజు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు.

ఈ సెంచరీ కుశాల్ పెరీరాకు అంతర్జాతీయ టీ20లో శ్రీలంక బ్యాట్స్మన్ చేసిన ఫాస్టెస్ట్ సెంచరీగా నిలిచింది. కేవలం 44 బంతుల్లోనే తన సెంచరీ వూర్తి చేసి, 219.56 స్ట్రైక్ రేట్తో.. 13 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 101 పరుగులు చేసి పెవిలియన్ చేరుకున్నాడు.

ఇక, ఈ సెంచరీ ఆయన టీ20 అంతర్జాతీయ కెరీర్లో అతని తొలి సెంచరీ. కుశాల్ పెరీరా 14 ఏళ్ల తరువాత శ్రీలంక క్రికెట్ రికార్డును తిరగరాసారు. 44 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా ఆయన, 2011లో తిలకరత్నే దిల్షాన్ చేసిన 55 బంతుల్లో సెంచరీ రికార్డును బద్దలు కొట్టారు. 2025 సంవత్సరంలో జరుగుతున్న తొలి అంతర్జాతీయ మ్యాచ్లో కుశాల్ పెరీరా సెంచరీ సాధించి, ఈ ఏడాది అంతర్జాతీయ సెంచరీ చేసిన తొలి బ్యాట్స్మన్గా నిలిచారు.

ఇక మ్యాచ్ విషయానికొస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణిత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 218 పరుగులు చేసింది. ఇక భారీ లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 211 పరుగులకే పరిమితం కావడంతో శ్రీలంక ఏడు పరుగులతో విజయం సాధించింది.

సెంచరీతో రికార్డు సృష్టించిన కుశాల్ పెరీరాకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. అయితే, మూడు టి20 సీరిస్ లో భాగంగా మొదటి రెండు మ్యాచ్లు న్యూజిలాండ్ గెలిచింది. దీంతో సిరీస్ 2-1తో న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది సీరిస్ గా న్యూజిలాండ్ ఆటగాడు జాకబ్ నిలిచాడు.

అతడేమీ కుర్రాడు కాదుగా..: రోహిత్ రిటైర్మెంట్‌పై రవిశాస్త్రి

ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు కోసం టీమ్ఇండియా సన్నద్ధమవుతోంది. ఈ టెస్టులో గెలిస్తేనే భారత్ సిరీస్ను కోల్పోకుండా డ్రాతో గట్టెక్కే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోలుగుతుంది.

మరోవైపు ఈ సిరీస్లో కెప్టెన్గానూ, బ్యాటర్గానూ ఇబ్బందిపడుతోన్న రోహిత్ సుదీర్ఘ ఫార్మాట్కు గుడ్బై చెప్పేస్తాడంటూ కథనాలు వస్తున్నాయి. వీటిపై భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. ఇదేమీ తనను షాక్కు గురిచేయదని.. అతను చివరి మ్యాచ్లోనైనా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాలని వ్యాఖ్యానించాడు.

నేను రోహిత్కు దగ్గరగా ఉండుంటే.. అతడికి ఒకటే సూచిస్తా. మైదానంలోకి దిగినప్పటినుంచి వేగంగా ఆడమని చెబుతా. వెళ్లామా? ఎటాకింగ్ చేశామా? అన్నట్లుగా ఉండాలి. ఇప్పుడు అతడు ఆడుతున్న తీరు బాగోలేదు. ఫామ్ పరంగా గొప్పగా అనిపించడం లేదు.

ప్రత్యర్థిపై రోహిత్ దూకుడుగా ఆడితేనే ఫలితం ఉంటుంది. కెరీర్ కొనసాగించడంపై నిర్ణయం తీసుకోవాల్సింది అతడే. ఒకవేళ రోహిత్ రిటైర్మెంట్ తీసుకుంటే నేనేమీ షాక్కు గురికాను. ఎందుకంటే అతడు కుర్రాడేమీ కాదు. చాలామంది యువ క్రికెటర్లు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. శుభ్మన్ గిల్ వంటి ప్లేయర్ ముందు వరుసలో ఉన్నాడు. 2024లో అతడు 40 సగటుతో పరుగులు రాబట్టాడు. ఆసీస్తో టెస్టు సిరీస్ అనంతరం రోహిత్ నిర్ణయం తీసుకోవచ్చు. ఒకవేళ భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు అర్హత సాధిస్తే పరిస్థితి భిన్నం. అప్పుడు సరైన సమయం చూసి వీడ్కోలు పలికే అవకాశం రోహిత్కు ఉంది అని రవిశాస్త్రి వెల్లడించాడు.

ఐదో టెస్టుకు గిల్ సారథ్యమా?

ఆసీస్ - భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. తుది జట్టులో రోహిత్ ఉంటాడా? లేదా? అనే దానిపై కోచ్ గంభీర్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీంతో రోహిత్ ఆడకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి అతడు లేకపోతే సీనియర్ విరాట్ కోహ్లీకి సారథ్యం అప్పగిస్తారని అభిమానులు భావిస్తున్నారు. కానీ, మాజీ క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి మాత్రం శుభ్మన్ గిల్ను కెప్టెన్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నాడు. అందుకుతగ్గట్టుగానే భారత శిబిరం ప్రాక్టీస్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ 2025-27 సీజన్ కోసం టీమ్ఇండియా సన్నాహాలను ప్రారంభించినట్లు వెల్లడించాడు. ఒకవేళ సిడ్నీ టెస్టులో రోహిత్ లేకపోతే.. ఓపెనర్లుగా యశస్వి, కేఎల్ రాహుల్ వస్తారు. వన్డౌన్లో గిల్ ఆడతాడు. బాక్సింగ్ డే టెస్టులో గిల్ ఆడని విషయం తెలిసిందే.

‘డాకు మహారాజ్’ ‘దబిడి దిబిడి’

నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటించిన సినిమా విడుదలవుతుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. ఈ సంక్రాంతికి ఆయన ‘డాకు మహారాజ్’ చిత్రంతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు రెండు పాటలు విడుదల కాగా, రెండింటికీ మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడవ గీతం విడుదలైంది. ‘డాకు మహారాజ్’ చిత్రం నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతం ‘దబిడి దిబిడి’ని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో ఒక ఊపు ఊపుతోంది. నందమూరి బాలకృష్ణ అంటే డైలాగ్ లకు పెట్టింది పేరు. అలాంటి బాలకృష్ణ చిత్రాలలోని అత్యంత ప్రజాదరణ పొందిన డైలాగ్ లతో రూపుదిద్దుకున్న ‘దబిడి దిబిడి’ గీతం అభిమానులకు నిజమైన విందును అందిస్తోంది. ఈ మాస్ నృత్య గీతాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించారు. ఈ పాటలో బాలకృష్ణతో కలిసి ఊర్వశి రౌతేలా కాలు కదిపారు. తమ అసాధారణ ఎనర్జీతో, అదిరిపోయే స్టెప్పులతో మాస్ ప్రేక్షకులు మెచ్చేలా పాటను మలిచారు. నందమూరి బాలకృష్ణ సినిమా అంటే తమన్ ఏ స్థాయిలో సంగీతం అందిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరి కలయికలో వచ్చే ప్రతి పాట ప్రేక్షకులని రంజింపచేస్తుంది. ఇప్పుడు ‘దబిడి దిబిడి’ కోసం తమన్ మరోసారి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. వాగ్దేవి తన శక్తివంతమైన గాత్రంతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఇక ప్రతిభావంతులైన గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి.

సూర్య సినిమా

suryachitramagazine@gmail.com

యూట్యూబ్ ని షేక్ చేస్తున్న ‘సంక్రాంతికి వస్తున్నాం’ సాంగ్స్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘సంక్రాంతికి వస్తున్నాం’ ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. విడుదలైన మూడు పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన గోదారి గట్టు, మీను, బ్లాక్ బస్టర్ పొంగల్ ట్రాక్స్ యూట్యూబ్, అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో మోత మొగిస్తున్నాయి. బ్లాక్‌బస్టర్‌పొంగల్ సాంగ్ ప్రస్తుతం 3వ స్థానంలో ఉంటూ పండగ వైబ్ ని రెట్టింపు చేసింది. మీను సాంగ్ 6వ స్థానంలో ఆడియన్స్ అలరిస్తోంది. విడుదలైనప్పటి నుంచి టాప్ ట్రెండింగ్ లో వున్న గోదారిగట్టు సాంగ్10వ స్థానంలో అదరగొడుతోంది. ఈ మూడు పాటలకు 85 మిలియన్ల వ్యూస్ దాటాయి, ఈ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ పాటలకున్న పాపులారిటీని తెలియజేస్తున్నాయి. సాంగ్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్స్ లో ఫ్యాన్స్ డ్యాన్స్ కవర్‌లు, రీల్స్ లో కూడా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ మూడు పాటలు 100 మిలియన్ వ్యూస్ కి చేరువయ్యాయి. సెన్సేషనల్ హిట్ గా నిలిచిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ ఆల్బమ్ ఈ సీజన్‌లో మోస్ట్ సెలబ్రేటెడ్ ఆల్బమ్ గా అదరగొట్టింది.

మలయాళంలో భారీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన కేవీఎన్ ప్రొడక్షన్స్

గ్రాండియర్ ఫిలిం మేకింగ్‌కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా మలయాళంలో ఓ హ్యూజ్ మూవీని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి “ఆవేశం” ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో “మంజుమ్మెల్ బాయ్స్” చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా నిర్మాత వెంకట్ కె నారాయణ మాట్లాడుతూ – భాషలకు అతీతంగా ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్సిపీరియన్స్ ఇవ్వాల నేది మా సంస్థ లక్ష్యం. ఈ క్రమంలోనే మలయాళ చిత్ర పరిశ్రమలోకి భారీ చిత్రాన్ని తీసుకురాబోతున్నాం. మా సంస్థ నుంచి ప్రేక్షకులు ఆశించే హై క్వాలిటీ మూవీని టాలెంటెడ్ టీమ్ తో కలిసి నిర్మించనున్నాం అన్నారు. డైరెక్టర్ చిదంబరం మాట్లాడుతూ – ఇలాంటి గొప్ప మూవీ కోసం నేను ఎదురు చూస్తున్నాను. ప్యాషనేట్ టీమ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా విజన్ ను త్వరలోనే ప్రేక్షకులకు చూపించేందుకు సిద్ధమవుతున్నాం అన్నారు.

‘గేమ్ చేంజర్’ ట్రైలర్‌లో ప్రతీ షాట్ అద్భుతంగా అనిపించింది -దర్శకధీరుడు రాజమౌళి

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం ‘గేమ్ చేంజర్’. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరో యిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడి యోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాం ప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో గేమ్ చేంజర్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి దర్శకధీరుడు రాజమౌళి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ట్రైలర్ రిలీజ్ అనంతరం.. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ..‘శంకర్ ఫస్ట్ తెలుగు సినిమా అని అంతా చెబుతుంటే.. అవునా? నిజమా? అని అనిపించింది. కానీ తెలుగు వాళ్లకి శంకర్ గారు తమిళ దర్శకుడు కాదు.. మన తెలుగు దర్శ కుడే. శంకర్ అంటే తెలుగు వారందరికీ గౌరవం. ఆ గౌరవం తోనే దిల్ రాజు ఈ మూవీని శంకర్‌తో తీసి ఉంటారు. ప్రస్తుతం ఉన్న కుర్ర దర్శకులు మమ్మల్ని చూసి గర్వపడుతుంటారు. కానీ మేం మాత్రం శంకర్‌ని చూసి గర్వపడుతుంటాం. ఆయనే డైరెక్టర్లకు ఓజీ.. ఒరిజినల్ గ్యాంగ్ స్టర్. మనకున్న పెద్ద కలల్ని సినిమాగా తీస్తే.. డబ్బులు వెనక్కి వస్తాయని అందరికీ కాన్ఫిడెంట్ ఇచ్చిన డైరెక్టర్ శంకర్. ట్రైలర్‌ను రిలీజ్ చేసే ఛాన్స్ ఇచ్చినందుకు థాంక్స్. ఈ మూవీతో వింటేజ్ శంకర్‌ని చూస్తాం. ఒకే ఒక్కడు నాకు చాలా ఇష్టమైన సినిమా. ఆ స్థాయిని మించేలా గేమ్ చేంజర్ ఉంటుందనిఆ స్తుంది. ట్రైలర్ చూస్తే.. ప్రతీ షాట్, సీన్ ఎగ్జైట్మెంట్‌ను ఇచ్చింది.

‘గార్డ్’... మోషన్ పోస్టర్

విరాజ్ రెడ్డి చీలం హీరోగా అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న యాక్షన్ లవ్ ఎంటర్‌టైనర్ ‘గార్డ్’. జగా పెద్ది దర్శకత్వంలో అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ‘రివేంజ్ ఫర్ లవ్’ ట్యాగ్‌లైన్. మిమి లియోనార్డో, శిల్పా బాల కృష్ణన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మెల్‌బోర్న్‌లో నివసించే పాతికేళ్ల కుర్రాడైన సుశాంత్ సెక్యూరిటీ గార్డ్‌గా వర్క్ చేస్తుంటాడు. తను కష్టపడి సొంతంగా ఓ సెక్యూరిటీ ఏజెన్సీని స్టార్ట్ చేయాలని అనుకుంటాడు. ఆ క్రమంలో సామ్ అనే సైకాల జిస్ట్‌తో అతనికి పరిచయం ఏర్పడుతుంది. ఆమెతో ప్రేమలో కూడా పడతాడు సుశాంత్. అనుకోని పరిస్థితుల్లో అతని జీవితం అనుకోని మలుపు తీసుకుంటుంది. తన జీవితంలో ప్రేమ కోసం సుశాంత్ ఊహించని శక్తులతో ఎలాంటి పోరాటం చేశాడనే కథాంశంతో రూపొందిన చిత్రమే ‘గార్డ్’. గార్డ్ మూవీ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే.. సెక్యూరిటీ గార్డ్ దుస్తులతో హీరో విరాజ్ నిలబడి ఉన్నారు. అతని పక్కన హీరోయిన్స్ మిమి లియోనార్డో, శిల్పా బాలకృష్ణన్ నిలబడి ఇన్‌టెన్స్ లుక్స్‌తో చూస్తుండటాన్ని గమనించవచ్చు. ‘గార్డ్’ చిత్రం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోనే చిత్రీకరణను జరుపుకుంది.

‘పినాక’ టైటిల్ టీజర్ రిలీజ్

ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న గోల్డెన్ స్టార్ గణేష్ అప్‌కమింగ్ మూవీ ‘పినాక’ టీజర్ విడుదలయింది. టీజర్ అభిమానులను, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే విజువల్ ట్రీట్‌ను అందించింది. గోల్డెన్ స్టార్ గణేష్ క్షుద్ర, రుద్రగా స్టన్నింగ్ న్యూ అవతార్‌లో తన వెర్సటాలిటీ చూపించారు. ప్రముఖ నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ బి. ధనంజయ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మైల్ స్టోన్ 49వ ప్రాజెక్ట్‌గా వస్తున్న ‘పినాక’ కన్నడ సినిమాని రీడిఫైన్ చేయనుంది. కన్నడ సినిమాలో మునుపెన్నడూ లేనివిధంగా గ్రిప్పింగ్ స్టోరీలైన్, అద్భుతమైన విజువల్స్, బ్లాక్ మ్యాజిక్ ఎలిమెంట్స్ తో కూడిన గ్రాండ్ పీరియాడిక్ డ్రామాని టీజర్ పరిచయం చేసింది. బ్రెత్ టేకింగ్ వీఎఫ్ఎక్స్, అద్వాన్స్ విజువల్స్‌తో ‘పినాక’ న్యూ ఎక్సయిటింగ్ వరల్డ్ ని ప్రజెంట్ చేసింది. రాంపేజ్ ఆఫ్ క్షుద్ర పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.

‘జాతస్య మరణం ధ్రువం’ ఫస్ట్ లుక్

జెడి చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ లీడ్ రోల్స్ లో శ్రవణ్ జొన్నాడ రచన, దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ ని, త్రిష ప్రెజెంటర్ గా సురక్ష్ బ్యానర్‌పై మల్కాపురం శివ కుమార్ నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాతో ప్రీతీ జంఝియానీ కూడా రీఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి ‘జాతస్య మరణం ధ్రువం’అనే టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని లాంచ్ చేశారు. ఒక సంస్కృత పదబంధం నుంచి వచ్చిన ఈ టైటిల్ కు “పుట్టినవారికి మరణం తప్పదు” అని అర్థం. ఈ టైటిల్ బ్రెత్ టేకింగ్, థాట్ ప్రొవొకింగ్ నెరేటివ్ కి టోన్ సెట్ చేస్తుంది. జె.డి. చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ ఇంటెన్స్ అండ్ సీరియస్ ఎక్స్ ప్రెషన్స్ కనిపిస్తూ మిస్టరీ సెన్స్ ని క్రియేట్ చేసే ఫస్ట్-లుక్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచుతోంది. ఈ మూవీకి అర్జున్ రాజా డీవోపీ, జిబ్రాన్, రాజ్ ఆషూ సంగీతం అందించారు. విప్లవ్ నైషధం ఎడిటర్, రాజేష్ మందాపురం ఆర్ట్ డైరెక్టర్.

విడుదల చేసిన స్టెయిగ్ ఫిల్మ్స్ వివరాలు-2024

రిలీజ్ డేట్	మూవీ	ప్రొడ్యూసర్	కంపెనీ	డైరెక్టర్	మ్యూజిక్	ఆర్టిస్ట్
28. 15.02.2024	రాజధాని ఫైల్స్	కాంతమనేని రవిశంకర్	తెలుగు వన్ ప్రొడక్షన్	భాను	మణిశర్మ	అఖిలన్, వినోద్ కుమార్, వీణ,
29. 16.02.2024	వూరు పేరూ భైరవకోన	రాజేష్ దండ	ఎకె ఎంటర్టైన్మెంట్, హాస్య మూవీస్	విఐ ఆనంద్	శేఖర్ చంద్ర	సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ,
30. 16.02.2024	ప్రవీన్ ఐ పి ఎస్	జోగళ్ల బాలమణి	ఐఆర్ఏ ఇన్ఫోటైన్మెంట్ పి లిమిటెడ్,	దుర్గా దేవ్ నాయుడు	నందిగం ప్రసు నందకిషోర్	ధులిపాల, దుర్గా దేవ్ నాయుడు,
31. 16.02.2024	డ్రిల్ హరనాథ్ పోలిచెర్లా	డ్రీమ్ టీమ్ హరనాథ్ పోలిచెర్లా	హరనాథ్ పోలిచెర్ల,	కరుణ చౌదరి		
32. 23.02.2024	సుందరం మాస్టారు	కె. సుధీర్ కుమార్/బి. రవితేజ	గోల్ డెన్ మీడియా/ఆర్టి టీమ్ వర్క్స్	ఎల్ఎల్వి కళ్యాణ్ సంతోష్	శ్రీచరణ్ పాకాలా	వివాహర్ష, దివ్య శ్రీపాద
33. 23.02.2024	సిద్ధార్థ్ రాయ్ ఎ. పి. బి. నరసింహమ్	బి. సుధాకర్ శ్రీ రాధా	విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్	వి.యశ్వస్వి	రాధన్ దీపక్	సరోజ్, తన్వి నేగి,నందిని
34. 23.02.2024	ముక్య గమనీకా	లోకం సాయికృష్ణ	శివన్ ప్రొడక్షన్స్	వి. వేణు మురళిధర్	కిరణ్ వెన్నా	విరాన్ ముత్తంశెట్టి, లావణ్య ఎస్,
35. 23.02.2024	మస్తు షాదేస్	ఉన్నా ఇరా భవానీ కసూలా	కసూలా క్రియేటివ్ వర్క్స్	తిరుపతి రావు సంజీవ్	టి. అభినవ్ గోమాతం,	అలీ రెజా, వైశాలి
36. 23.02.2024	తప్పించుకు తిరుగువడు ధన్యుడు సుమతి	బిక్షమయ్య సంగం బీఎస్ ప్రొడక్షన్ హౌస్	నారాయణ చెన్న	వివేక్-అభిషేక్	గోపాల్ శ్యామ్	ప్రియదర్శి, శ్రీందా, నిరంజనా
37. 23.02.2024	ప్రేమలో ఇదారూ ముళగపాక బాబూరావు	MBR క్రియేషన్స్	ముళగపాక బాబూరావు	ప్రమోద్ కుమార్	పరిసర్ల యువరాజ్,	ప్రసన్న, దివ్య హనీ
38. 23.02.2024	14 డేస్ లవ్	జోసెఫ్ హరి	దాసరి సుప్రియా ఎంటర్టైన్మెంట్స్	నాగరాజ్ బోడెమ్	కిరణ్ వెన్నా	మనోజ్‌పుత్తూర్,చాందిని భగవాన్ని
39. 01.03.2024	ఆపరేషన్ వాలెంటైన్	ముద్దా సందీప్	తివారీ రినైసాన్స్ పిక్చర్స్ ఎల్ఎల్పి/	శక్తి ప్రతాప్ సింగ్ హాడా	మిక్కీ జె. మేయర్	వరుణ్ తేజ్, నవదీప్, మానుషి
40. 01.03.2024	INTI NO.13	హెసన్ పాషా రీగల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్	పన్నా రాయల్	వినోద్ యజమాన్యా	నవీద్ బాబు	ఇర్ఫాన్, శివాంగి మెహ్రా, నికిషా
41. 01.03.2024	మా వూరి రాజా రెడ్డి	ఆర్రా రజిత	ఆర్ఎస్ మూవీ మేకర్స్	రవి బసరా	పి. కె. నిహాన్	వైష్ణవి కాంబ్లే
42. 01.03.2024	రాధ మాధవమ్	గోనల్ వెంకటేష్	జివికె క్రియేషన్స్	దాసరి ఇషాకు చైతు కొల్లి	వినయ్ దేశాయ్	అపర్ణాదేవి
43. 02.03.2024	వ్యూహమ్	దాసరి కిరణ్ కుమార్	రామదూత క్రియేషన్స్	రామ్మోపాల్ వర్మ బాలాజీ	అజ్మల్ అమీర్	మానస ఆర్, రేఖా నిరోష
44. 08.03.2024	రికార్డ్ బ్రేక్	చదలవాడ పద్మావతి	శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిల్మ్స్	చదలవాడ శ్రీనివాసరావు	సాబు వర్గీస్	నిహార్ కపూర్, నాగార్జున, రాఘు
45. 08.03.2024	భీమ	K.K. రాధామోహన్	శ్రీ సత్యసాయి ఆర్ట్స్	ఎ. హర్ష	రవి బస్రూర్	గోపీచంద్, ప్రియా భవాని,
46. 08.03.2024	బాబ్ సం.1	బుల్షిట్ గై డి.దిలీప్ కుమార్ రెడ్డి	డిడి క్రియేషన్స్ ఎంఎల్ఆర్ (లక్ష్మణ్ వర్మ)	పవన్ అర్జున్ కళ్యాణ్,	లక్ష్మణ్ వర్మ,	కుషిత కల్లపు, సోనాలి పాణిగ్రే
47. 08.03.2024	GAAMI	వేమరెడ్డి విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి	వేమరెడ్డి వంశీకృష్ణ రెడ్డి	పి.సబరీష్ కుమార్‌రెడ్డి	వి.సెల్యులాయిడ్స్/కార్తీక్ కుట్ట క్రియేషన్స్	విద్యాధర్ కె. నరేష్ కుమారన్
48. 08.03.2024	బుల్లెట్	ఎం. చౌడేశ్వరరావు	తుమ్మురకోట ఫిల్మ్ సర్క్యూట్స్ చౌడప్ప	ఆనంద్ సుభాష్ కుచంపుడి	రవి వర్మ,	ఎస్. సంజన, ఎం. మనీషా,
49. 08.03.2024	మేము చెడ్డ అబ్బాయిలను ప్రేమిస్తున్నాము	P.K. దుర్గా రావు	B.M. క్రియేషన్స్	రాజు రాజేంద్ర ప్రసాద్	రఘు కుంచే	అజయ్‌కతుర్వర్, వంశీయాకసిరి,
50. 08.03.2024	రాజు గారి అమ్మయి-నైయుడు గారి అబ్బాయి	రామిసెట్టి వెంకట సుబ్బారావు,	ముత్యాల రామదాసు తన్విక, మోక్షితా క్రియేషన్స్	వెంకట శివసాయి ఫిల్మ్స్	సత్యరాజ్ కుంపట్ల	రోహన్ సాలూర్ రవితేజ నన్నా,
51. 15.03.2024	లాంబాసింగీ	గొడ్డంటి కృష్ణ మోహన్	కాన్సెప్ట్ ఫిల్మ్స్ పి లిమిటెడ్,	నవీన్ గాంధీ	ఆర్ఆర్ ధ్రువన్	భరత్ రాజ్, దివివాధ్య
52. 15.03.2024	పి. లింగమూర్తి	నాయుడు	సైతేజా ఎంటర్టైన్మెంట్స్	డి. నవీన్ రెడ్డి	భీమ్స్ సిసిరోలియో	సాయిరాం శంకర్, సునీల్,
53. 15.03.2024	శాతులు వర్ధంతి	సమాల శ్రీలత్	స్టార్లైట్ స్టూడియోస్ పి. లిమిటెడ్,	కుమారస్వామి (అక్షర)	అరుణ్ చిలువెరు చైతన్యరావు	భూమిసెట్టి
54. 15.03.2024	MAYA	రాజేష్ గోరిజవోలు	విన్మోడ్ ఎంటర్టైన్మెంట్స్	రమేష్	నాని సూర్య వక్కలంక	కిరణ్ అవాలా, టార్జన్, ఈస్టర్
55. 15.03.2024	తాంత్ర	రవి చైతన్య	మైసా ఫైళ్ళకు మార్గం అవ్వండి	శ్రీనివాస్ గోపిసెట్టి	ఆర్ఆర్ ధ్రువన్ ధనుష్	రఘుముద్రి, లక్ష్మణ్ మీసాల,
56. 22.03.2024	ఓం. భీమ్. బుష్	వి. విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి	వి. వంశీకృష్ణ రెడ్డి	సెల్యులాయిడ్	శ్రీహర్ష కొణుగంటి	సన్నీ ఏఆర్ శ్రీ విష్ణు, ప్రియా

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.